ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 06, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు



# హస్తమించిన మాజీ ఎమ్మెల్యే భీమపాక

-పెద్దదిక్కును కోల్పోయిన కమ్యూనిస్టులు
-తీవ్రదిగ్భ్రాంతిలో భారత కమ్యూనిస్టు పార్టీ
-అసెంబ్లీ సాక్షిగా ఏజెన్సీ సమస్యలపై గొంతెత్తిన ప్రజానాయకుడు
-తండ్రి మరణ వార్త విని తీవ్రదిగ్భ్రాంతికి గురైన హై కోర్టు జడ్జీ నగేష్

2లో...



# రెవెన్యూ వ్యవస్థ.. చిన్నాభిన్నం



- రాజ్యాంగ హక్కుల్ని విస్మరించారు
- రాజకీయ నిర్ణయాలకే ప్రాధాన్యత
- చట్ట విరుద్ధంగా సర్దుబాటు
- కక్ష సాధింపుల్లో వీఆర్వోలు

రఘునాథపాలెం, ప్రభాతవార్త

రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. చెట్టుకొకరు పుట్టకొకరు చెల్లాచెదురయ్యారు. రాజ్యాంగ హక్కుల్ని విస్మరించారు. రాజకీయ నిర్ణయాలకే ప్రాధాన్యత ఇచ్చారు. వెరసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని భయపడి విధుల్లో చేరారు. చట్టవిరుద్ధంగా సర్దు బాటు పేరిట సర్దుబాటు చేశారు. ఒకే గొడుగు కింద పనిచేస్తున్న వీఆర్వోల పరిస్థితి అగమ్య గోచరంగా తయారై చివరకు కక్షసాధింపుల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బ్రిటీషు కాలం నాటి రెవెన్యూ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం కూకటి వేళ్లతో పెకలించింది.

2 లో..



# పిట్టల్లా రాలుతున్నా.. పట్టింపేదీ?



రఘునాథపాలెం, ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏలు) పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నిజాంకాలం నాటి నుంచి పనిచేస్తున్న వీరందరూ ఉద్యోగ భద్రత కోసం రోడ్డున పడ్డారు. విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టిన వీరిని ఎలాగైనా అణచివేయటానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వాపోతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన

మాటతప్పిన ప్రభుత్వం
మనస్థాపంతో వీఆర్ఏలు
43వ రోజుకు పోరాటం

## బిజెపిని ఓడించడానికే టిఆర్ఎస్‌తో పొత్తు



2లో...

బిజెపి మహా ప్రమాదకరమైన మతతత్వ పార్టీ
స్వచ్ఛమైన నిప్పులాంటి మంచి కమ్యూనిటీ గరిడేపల్లి
సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

వైరారూరల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త: మహా ప్రమాదకరమైన మత తత్వ పార్టీ బిజెపిని ఓడించడానికే

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

కలెక్టర్ వి.పి.గౌతమ్

16లో...

## ఒదుగుతూ.. ఎదగడం నా నైజం

- గెలుపు పొందే వరకు అలుపు లేదు
- నా జీవితం ప్రజాక్షేత్రానికే అంకితం
- తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి

పినపాక సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఒదుగుతూ ఎదగడం తన నైజమని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన నిగర్విగానే ఉంటానని.. అందరిలా ఎగిసిపడే మనస్తత్వం తనది కాదని మరోమారు



2లో...

స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులే తనకు శ్రీరామరక్ష అని వెల్లడించారు. గత మూడురోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయన సోమవారం పినపాక నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన

నేటి జీవన క్రమంలో ఈజీ మనీ సంపాదించాలంటే గ్రామీణ వైద్యుడిగా అవతారం ఎత్తితే సరిపోతుంది. బండికి ఒక బ్యాగ్ అందులో నాలుగు రకాల మందులు, చేతిలో స్టెతస్కోప్ చేతపట్టుకుని గ్రామాలకు వెళ్తే సరి చేతినిండా పైసలే.. పొద్దస్తమానం కష్టపడాల్సిన పనిలేదు. లక్షల రూపాయలు ఖర్చు చేసి డాక్టర్ విద్య చేపట్టాల్సిన అవసరం లేదు. కేవలం సూది వెయ్యడం, సెలయిన్ పెట్టడం వస్తే చాలు ఇక డాక్టర్ అయినట్లే.. చర్చ, ప్రభాతవార్త :



# అమ్మో.. ఆర్ఎంపీలు



జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం
టెస్టుల పేరుతో నిలువు దోపిడీ
ల్యాబ్ సెంటర్లలో కమీషన్ దారులు
మెడికల్ షాపుల్లోను పర్సంటేజీలు
పేదోడి చెంతకు చేరని ప్రజారోగ్యం
చోద్యం చూస్తున్న వైద్యశాఖ ...

ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజానీకానికి ప్రభుత్వం వైద్యం నేటికి అందని ద్రాక్ష లాగే మిగిలింది. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం వేలకోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు నివేదికలు చెప్తున్నా అవి ఏ మాత్రం

2 లో..

## అమ్మో ఆర్ఎంపీలు..

క్షేత్రస్థాయిలో ప్రజల చెంతకు చేరడం లేదనేది సుస్పష్టం. గ్రామీణ ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకున్న కొందరు గ్రామీణ వైద్యులు ఎటువంటి విద్యా అర్హతలు లేకున్నా వైద్య విద్య చదవకపోయినా కేవలం కొద్ది రోజులు పట్టణ ప్రాంతాలలోని వైద్యశాలలో కంపౌండర్ గానో లేక ఏ విధంగానైనా పనిచేసి సూది వెయ్యడం, సెలయిన్ పెట్టడం నేర్చుకుంటే చాలు ఇక డాక్టర్ అయినట్లే .. గ్రామీణ వైద్యులుగా అవతారం ఎత్తి పల్లె పట్టణాలు అనే తేడా లేకుండా ఆవాసాలు ఏర్పరుచుకుని ప్రజలకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. వీరు చేసే వచ్చీరాని వైద్యం వలన రోగం ఒకటైతే మందు గుళిక మరోకటి వెయ్యడంతో వారి పరిస్థితి ప్రాణ సంకటంగా మారిన క్రమంలో ఇదేంటని అడిగితే కొందరు ఆర్ఎంపీలు పత్తా లేకుండా పోతున్నారు. మరికొందరు పలు రకాల కారణాలు చెప్పి పట్టణాలను సిఫార్సు చేస్తున్నారు. ఈ సమయంలో కమీషన్‌లకు కక్కుర్తిపడుతూ తాను సూచించిన వైద్యశాలకే వెళ్ళాలని అక్కడ అయితే మంచిగా చూస్తారని రోగికి చెప్పి సంబంధిత డాక్టర్‌తో బేరసారాలు అడుగుతున్నట్లు తెలిసింది. దీంతో సదరు డాక్టర్ టెస్టులతో పేరుతో చికిత్సల పేరుతో చికిత్సల పేరుతో నియంత్రణ లేకుండా రోగుల నుడి సొమ్ములు ముక్కుపిండి మరి వసూలు చేసి తలాపాపం తీలా పిరికెడులా రోగుల ఇళ్ళు గుళ్ళ చేస్తున్నట్లు సమాచారం.

**-వీళ్ళా డాక్టర్లు ... ...** సైకిల్‌షాపులో పనిచేసిన వ్యక్తి మెడికల్ షాపుల్లో బాయ్‌గా పనిచేసిన వ్యక్తులు గ్రామీణ వైద్యుల దగ్గర పనిచేసిన వ్యక్తులు ఇంకొందరూ వైద్యం గురించి తెలియని వారు ఇలా చెప్పుకుంటూపోతే .. కోకొళ్ళలు ఇంగ్లీష్‌రాదు .. మందుల పేర్లు తెలీదు. మందు బిల్లలు ఇస్తారు. ఇంజక్షన్‌లు వేస్తారు అవసరం అయితే సెలయిన్ మీద సెలయిన్‌లు ఎక్కిసార్తు తేడా వస్తే సిఫార్సు చేయిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే నిరుపేదలు వీరి పాలిట కొందరు గ్రామీణ వైద్యులు యమ కింకరులుగా మారారు.

**-జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం** జ్వరం వచ్చిందని గ్రామీణ వైద్యులను సంప్రదించారో ఇక అంతే సంగతులు డెంగీ, వైరల్ ఫీవర్స్, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులైనా సరే వీరు చికిత్సలు నిర్వహిస్తారు. వివిధ రకాల టెస్టుల పేరుతో దోపిడీ పాల్పడతారు.

**-ల్యాబ్ సెంటర్లలో కమీషన్ :** గ్రామీణ ప్రాంతాలలో ల్యాబ్ సెంటర్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ల్యాబ్ నిర్వహించాలంటే తప్పనిసరిగా డిఎం ఎల్‌టి ల్యాబ్ టెక్నిషియన్ వంటి కోర్సులు తప్పనిసరిగా ఏవో కొన్ని పేరొందిన ల్యాబ్ సెంటర్‌లలో పనిచేసి ల్యాబ్ సెంటర్‌లను నడుపుతున్నారు. వీరు గ్రామీణ వైద్యులతో ఒప్పందాలు చేసుకుని వ్యాపారం సాగిస్తున్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగీప్లేట్‌లెట్స్ కౌంట్ వంటి టెస్టుల పేరుతో రోగుల నుండి భారీగా నగదు గుంజుతున్నారు. ఆరోగ్యం బాగోలేదని గ్రామీణ వైద్యుడిని సంప్రదించిన క్రమంలో అన్నీ రకాల టెస్టులు రాసి ల్యాబ్ సెంటర్‌కి పంపిస్తే అక్కడ బిల్లు తడిసి మోపెడు అవుతుంది. ఉదాహరణకు వివిద టెస్టుల రూపేనా రూ.3000 అయిన క్రమంలో అందులో సగం గ్రామీణ వైద్యుడికి మిగిలిన సగం ల్యాబ్ నిర్వహకుడు ఇలా చెరిసగం పంపకాలు సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అసలు ఎంతమందికి ల్యాబ్ నిర్వహణ అర్హత ఉంది. వీరు చేసే టెస్టులు ఖచ్చితమైనవేనా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

**-మెడికల్ షాపుల్లోను కమీషన్ దారులు :** రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ షాపులు యద్ధేచ్ఛగా వెలుస్తున్నాయి. మెడికల్ షాపు నిర్వహణ లాభసాటిగా మారడంతో ప్రతి పల్లెలో గల్లీకో షాపు వెలుస్తున్నాయి. మెడికల్ షాపు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఒక్క చర్ల మండలంలో సుమారు నలభై మెడికల్ షాపు నిర్వహణ సాగుతుంది. ఇందులో నిబంధనల మేరకు ఎంతమంది వ్యాపారం చేస్తున్నారో డ్రగ్ కంట్రోల్ అధికారులకే తెలియాలి. ఎటువంటి విద్యర్హత లేకుండా యద్ధేచ్ఛగా సాగుతున్న మెడికల్ దందాపై సంబంధిత శాఖ దృష్టి సారించాలి. కొందరు గ్రామీణ వైద్యులు మెడికల్ నిర్వహకులు సాగిస్తున్న కమీషన్ వ్యాపారం వైద్యఆరోగ్యశాఖ డ్రగ్ కంట్రోల్ అదికారులు శాఖ పరమైన విచారణ చేసి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

**-వైద్యశాఖ చర్యలు ఉపక్రమించాలి :** ఏజెన్సీ ప్రాంత ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎటువంటి అర్హత లేకుండా పరిమితికిమించి వైద్యం చేస్తున్న కొందరు గ్రామీణ వైద్యులపై నిబంధనలు అతిక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న మెడికల్‌షాపుల నిర్వహణపై వైద్యఆరోగ్యశాఖ డ్రగ్ కంట్రోల్ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలి. ప్రజారోగ్యం పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా వైద్య వృత్తి చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం

నిజాం కాలం నాటి ఐదొందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శాఖను ప్రభుత్వం రద్దుపరిచి తహశీల్దార్, సబ్‌ట్రెజరీ కార్యాలయాలుగా ఏర్పాటు చేసింది. పూర్వపు రోజుల్లో గ్రామాల్లో పట్వారీ, పటేళ్ల వ్యవస్థ నడిచింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రెవెన్యూ వ్యవస్థను తాలూకాల పరిధి నుండి తొలగించి మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు కొనసాగుతున్న తహశీల్దారు కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న విఆర్‌ఒలను కేసీఆర్ ప్రభుత్వం ఒక్క కలం పోటుతో తొలగించింది. రెండేళ్ల నుంచి వారికి ఉద్యోగ అవకా శాలు సన్నగిల్లి భద్రత కరవై ఇళ్లకే పరిమితం చేశారు. తహశీల్దార్ కార్యాలయాలవైపు వారు కన్నెత్తి చూడకుండా ఉద్యోగ బాధ్యతల నుంచి ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇటీవల కాలంలో వీఆర్వోలు పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు, ధర్నాలు సైతం నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. సీఎం కేసీఆర్ చివరి అస్త్రంగా రెవెన్యూ శాఖలో తీసుకోబోమని స్పష్టం చేశారు. కేవలం జీతాలమీదనే ఆధారపడి వీరందరినీ ప్రభుత్వం అర్హతలను బట్టి వివిధ శాఖల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే విధుల్లోకి చేరారు. దీంతో వీఆర్వోలు లేని తహశీల్దార్ కార్యాలయాలు బోసిపోతున్నాయి. ప్రధానంగా అవినీతిని అరికట్టాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ వీఆర్వోల వ్యవస్థను సమూలంగా లేకుండా చేశారని ప్రజల్లో భావన నెలకొని ఉంది. 2018 మే 10వ తేదీన రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలో లంబాడీ గిరిజనులు పెద్దఎత్తున ఆశాఖ మండల స్థాయి అధికారులు వీర్వోలపై తిరుగు బాటు చేసి చిరుద్యోగి పట్టాదారు పాసుపుస్తకాల జారీ విషయంలో లక్షలా దిరూపాయలు వసూలు చేసిన తీరుపై దండెత్తారు. ఈ సమాచారం జిల్లా సరిహద్దు దాటి రాజధానికి పాకింది. పెద్దమొత్తంలో వసూళ్లకు పాల్పడిన సదరు ఉద్యోగి మధ్యవర్తిగా ఉండి చివరికి గిరిజన రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు రాకపోవటంతో అప్పట్లో వారిని నిర్బందించే వరకు వెళ్లింది. పోలీసుల బందోబస్తు మధ్య పెద్ద సదరు ఉద్యోగిపై అఘాయిత్యానికి పాల్పడిన సందర్భంలో అడ్డుకట్టపడింది. అదలా ఉండగా సదరు రెవెన్యూ ఉద్యోగి ఖమ్మంలో నివసిస్తున్న ఇంటిని ముట్టడించి వసూళ్ల చేసిన లక్షలు తిరిగి రాబట్టుకోవడం జరిగింది. ఈ శాఖలో ఆరితేరిన ఇలాంటి చిరుద్యోగుల అవినీతికి చెక్కు పెట్టాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ మొండిపట్టుదలతో మొత్తం రెవెన్యూ వ్యవస్థకే మంగళం పాడారు. ఎట్టకేలకు ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. ఏది ఏమైనా ఐదొందల ఏళ్ల చరిత్ర ఉన్న రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయింది.

## పిట్టల్లా రాలుతున్నా... పట్టింపేదీ?

మాట తప్పారని, మనస్థాపంతో ఇలాంటి చిరుద్యోగులు డిమాండ్లు నెరవేరక ఇప్పటికే చాలామంది పిట్టల్లా రాలిపోతున్నారు. అయినా కూడా వీరిపట్ల ప్రభుత్వం పట్టింపు లేకపోవడంతో సీఎం ఇచ్చిన మాటకు విలువ లేకుండా పోయిందని 43వ రోజుకు చేరిన సమ్మె పోరాటంలో విషాధాలు సైతం నెలకొని ఉన్నాయి. ఈ సమ్మె కాలంలో ఇప్పటి వరకు వివిధ కారణాలతో 20 మంది వరకు మరణించారని ఆశాఖ ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి. వీరిలో చాలా మంది ఉద్యోగ క్రమబద్దీకరణ కావడం లేదని మనస్థాపం చెందిన కొందరు, మరికొందరు గుండెపోటు కారణాలతో ప్రాణాలు పోగొట్టుకున్న విషయం తెలిసిందే. అర్హత ఉన్న వారికి ఉద్యోగ భద్రత, పేస్కేలు, కనీస వేతనం, వారసత్వ ఉద్యోగాల్లో నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ముందు వీరి డిమాండ్లు ఉంచారు. సమ్మెకు దిగిన వీఆర్ఏలకు తోటి ఉద్యోగుల వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నా, డిమాండ్లను సాధించేవరకు వెనుకడుగు వేసేది లేదని, తహశీల్దార్ కార్యాలయం ఎదుట 42 రోజుల క్రితం టెంట్ వేసుకొని సమ్మెలో ఉన్న వారందరూ వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూనే ఉన్నారు. వంటా వార్పు, రోడ్లు ఊడ్చటం, అర్ధ నగ్న ప్రదర్శనలు, కార్యాలయాల ముట్టడి సైతం నిర్వ హించి డిమండ్ల కోసం ఆరాటపడుతున్నారు. సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈ ఏడాది జులై 25వ తేదీ నుంచి వీఆర్ఏలు సమ్మెబాట పట్టారు. ముఖ్యమంత్రి హామీ నెరవేరుతుందని ఆశపడ్డ వీరి ఆశలు అడియా శలు అవుతున్నాయి. కేసీఆర్ ప్రకటించిన ప్రకా రమే తమకు పే స్కేలు అమలు చేయాలని, పిహెచ్‌డి, పిజి, ఎంటెక్, బి.టెక్ వంటి ఉన్నత చదువులు ఉన్న వారికి పదోన్నతులు కల్పించాలని ప్రధాన డిమాండ్. 2016లో విఆర్ఏలకు పదోన్నతి కల్పించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. జిల్లాల సంఖ్య పెంపు, రెవెన్యూ డివిజన్ల సంఖ్య పెరుగుదల, మండలాలు సైతం ఇబ్బడి ముబ్బడిగా పెంచ టంతో వారి పదోన్నతికి బ్రేక్ పడింది. అప్పట్లో కొత్తగా వీఆర్ఏలను రిక్రూట్ చేస్తారని భావించారు. ధరణీ ప్రవే శించిన సమయంలో కూడా ఒక కలం పోటుతో 5500 మంది విఆర్వో లను తొలగించటంతో వీరి పనిభారం వీఆర్ఏల మీద పడింది. దీంతో తమ కనీస హక్కులు అమలు కావటం లేదన్న ఆందోళనలో ఈ చిరుద్యోగులు సమ్మెకు దిగారు. ఏది ఏమైనా సమ్మె మొదలైన నాటి నుంచి ఈ నాటి వరకు ఉద్యోగ భద్రత మాట ఎలా ఉన్నా మరోవైపు వారికి లభిస్తున్న కనీస గౌరవ వేతనం సమ్మె ప్రభావం వల్ల రాకపోవటంతో కుటుం బాలు గడవక హాలో లక్ష్మణా అంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పరిశీలించి రోడ్డున పడ్డ వీఆర్ఏలను ఆదుకొని మృతిచెందిన కుటుంబాలకు పరిహారం చెల్లిం చాలని, వీఆర్ఏల సంఘం డిమాండ్ చేస్తుంది.

## బిజెపిని ఓడించడానికి..

టిఆర్ఎస్‌తోనే సిపిఎం పొంత్తు అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు 17వ వర్ధంతి సభ వైరఆ మండలం విప్పలమడక గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన దక్షిత భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ద్వారం(ఆర్చి)ని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం వదనద గరిడేపల్లి వెంకటేశ్వరరావు విగ్రహానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, బోడేపూడి వెంకటేశ్వరరావు చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు చిత్రపటానికి మల్లెంపాటి వీరభద్రరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పారుపల్లి అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య అధ్యక్షతన జరిగిన గరిడేపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ గరిడేపల్లి వెంకటేశ్వరరావు సమాజాన్ని అధ్యయనం చేస్తూ దోపిడి పద్ధతులను నిశితంగా పరిశీలిస్తూ పోరాట మార్గం ఎంచుకొని పార్టీకి బలమైన పునాదిని ఏర్పాటు చేశారని అన్నారు. గరిడేపల్లి నిర్మించిన భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) తరాలు మారుతున్నా నేటికి చెక్కు చెదరకుండా గ్రామంలో కొనసాగుతుందని, గత 50 ఏళ్ళుగా గ్రామపంచాయతీకి సిపిఐ(ఎం) అభ్యర్థులే పాలకవర్గంగా కొనసాగించడానికి గరిడేపల్లి కృషి కారణం అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ వ్యవస్థ మారితేనే బడుగు, బలహీన వర్గాల జీవితాలు మారుతాయని తుదివరకు అలుపెరగని పోరాటాన్ని గరిడేపల్లి చేశారని అన్నారు. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గరిడేపల్లి సాక్షిగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయడమే గరిడేపల్లికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, నాయకులు మచ్చా మణి, బొంతు సమత, నల్లమోతు పుల్లయ్య, మాగంటి తిరుమలరావు, ఎంపిటిసి మాగంటి సుందరమ్మ, వనమా చిన్న సత్యనారాయణ, బాజోజు రమణ, తూము సుధాకర్, బోడపట్ల రవీందర్, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, బాణాల కృష్ణమాచారి, ఉప సర్పంచ్ ఏదుల్ల కృష్ణకుమారి, గ్రామ కార్యదర్శి కొల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హస్తమించిన మాజీ ఎమ్మెల్యే భీమపాక

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు భీమపాక భూపతిరావు (80) సోమ వారం తన స్వగృహంలో అకాల మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది. భూపతిరావు ఉమ్మడి కమ్యూనిస్టుల కాలం నుండి పార్టీల పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసేవారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ విడిపోయిన అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తరుపున ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు సంపాదించి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గం నుండి సీపీఐ ఎమ్మెల్యేగా ఎన్నికై ఏజెన్సీ ప్రాంతంలో దళితులు, గిరిజనుల సమస్యలపై చట్టసభల్లో గళమెత్తిన నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించారు. భూపతిరావు సమస్య ఎక్కడుంటే అక్కడ సమస్య పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల తరుపున పోరాడేవారు.ఇప్పటికి పార్టీ నియమ నిబంధనల పట్ల, సిద్ధాంతాల పట్ల అకుంఠితమైన దీక్షతో పనిచేస్తూనే ఉన్నారు. గత వారం రోజుల నుండి ఆరోగ్యం మరింత క్షీణించడంతో స్వగృహం నందు మరణించారు. భూపతిరావు ఇక లేడు అనే వార్త తెలియగానే ఉభయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, భద్రాచల పట్టణ ప్రముఖులు, న్యాయవాది సంఘాలు, పాత్రికేయ సంఘాలు, హుటాహుటిన సంఘటన చేరుకుని భూపతిరావు పార్థివదేహానికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. భూపతిరావు మరణంతో సీపీఐ పార్టీ పెద్ద దిక్కును కోల్పోయిందని, ఈయన మరణం పార్టీని, వారి కుటుంబసభ్యులకు తీరనిలోటు అని అన్నారు. నేటికి భూపతిరావు ఆశయ సిద్ధాంతాలను, క్రమశిక్షణను, నిబద్ధతను జిల్లా వ్యాప్తంగా సీపీఐ కార్యకర్తలందరం అలవర్చుకుని ముందుకు సాగుతున్నామని, ఇకపై వారి ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తామని తెలియజేశారు. భూపతిరావు భద్రాచలంలోని అనేక మంది పేదల పక్షాన ఇండ్ల స్థలాల కొరకు, పెన్షన్‌ల కొరకు, రేషన్‌కార్డుల కొరకు, సంక్షేమ పథకాల అమలు కొరకు పోరాటాలు నిర్వహించారని, ఆ పోరాటాలలో ఆయనతో కలిసి నేను పనిచేసిన అనుభవం ఉందని, ఆయన ఒక ప్రజాయోధుడని కొనియాడారు. అదేవిధంగా సీపీయం జిల్లా నాయకులు యం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. భూపతిరావు మరణం భద్రాచలం వాసులకు, ఇటు ఉభయ కమ్యూనిస్టులకు తీరని లోటు అని, ఉభయ కమ్యూనిస్టులు ఏకతాటిపై కలిసి పనిచేయాలని ఎంతో కృషిచేశారని, భూపతిరావు లేరనే వార్తను సీపీయం రాష్ట్ర పార్టీ నుండి జిల్లా పార్టీ వరకు జీర్ణించుకోలేకపోతున్నామని, ఈయన మరణం కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భీమపాక భూపతిరావు మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి లోనయ్యానని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**-మాజీ ఎమ్మెల్యే భూపతిరావుకు నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్ సభ్యులు**

మాజీ శాసనసభ్యులు, సీపీఐ సీనియర్ నాయకులు భీమపాక భూపతిరావు పార్థివదేహానికి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ .. భద్రాచలం కీర్తిని రాష్ట్ర వ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత భూపతిరావు కుటుంబానికే దక్కుతుందని కొనియాడారు.

**-తండ్రి మరణ వార్త విని తీవ్రదిగ్భాంతికి గురైన హై కోర్టు జడ్జీ నగేష్**

తండ్రి మరణవార్త వినగానే తీవ్రదిగ్భ్రాంతికి గురైన భీమపాక నగేష్ (హైకోర్టు న్యాయమూర్తి) హుటాహుటిన హైద్రాబాద్ నుండి బయలుదేరి భద్రాచలంలోని తన స్వగృహానికి చేరుకుని తండ్రి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి క్రమశిక్షణను, కుటుంబం పట్ల ఆయన ఆదరాభిమానాలను, భాధ్యతలను గుర్తు చేసుకుని ఆవేదనకు లోనయ్యారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులందరూ తెలంగాణ హై కోర్టు జడ్జీ నగేష్‌ను పరామర్శించి, అతని తండ్రితో గల సన్నిహిత్యాన్ని, అనుభవాలను బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జినగేష్‌తో పంచుకుని ఆవేదన వ్యక్తం చేశారు. భూపతిరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఒదుగుతూ.. ఎదగడం నా నైజం

మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజా క్షేత్రానికే అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. రాబోవు ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీచేసి తీరుతానని గెలుపు పొందే వరకు అలుపు లేకుండా శ్రమిస్తానని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో రాబోవు ఎన్నికల్లో తన విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మణుగూరు మండలంలోని బండారుగూడెం, మణుగూరు గ్రామాలు, అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం, అమెంతకాలనీ, అశ్వాపురం, సీతారాంపురం, మొండికుంట గ్రామాలు, బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం, మోరంపల్లి బంజర, బూర్గంపాడు, రెడ్డిపాలెం, సారపాక గ్రామాలను సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక సాయాలను అందజేశారు. ఆపదలో నేనున్నా మీ శీనన్నను అనే భరోసాను కలిగించారు. అదేవిధంగా పోలవరం ముంపు బాధితులు చేస్తునన దీక్షకు తన మద్దతు తెలిపి ప్రసంగించారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



*తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జడ్పిహెచ్ఎస్, పిఎస పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ఉపాధ్యాయులంటే పిల్లల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారిని అంధకారం నుండి వెలుగుకు తీసుకవచ్చే విధంగా వారి జీవితాన్ని మార్చే గురువులన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి దారా శ్రీనివాసరావు, ఎంఇఓ దామోదర ప్రసాద్, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ కర్నాటి లక్ష్మారెడ్డి, కోశాధికారి అనుమోలు సర్వేశ్వరరావు,పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బూత్‌లెవల్ అధికారులకు అవగాహన సదస్సు



*తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

తల్లాడలోని రైతువేదికలో బూత్‌లెవల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తాహశీల్దార్ గంటా శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ హాజరై ఓటరు నమోదులో బిఎల్ఓల పాత్ర కీలకమని ఓటర్ల జాబితాను సమర్ధవంతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతిరావు, పాల్గొన్నారు.

## అడవిమల్లేలలో స్వచ్ఛ గురుకుల ప్రారంభం



*పెనుబల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని అడవిమల్లేల సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి వారం రోజుల పాటు జరగనున్న స్వచ్ఛ గురుకులం కార్యక్రమం సోమవారం ఎంపీపీ లక్కినేని అలెఖ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వారం రోజుల పాటు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించడం, పలు అంశాలపై పోటీలు నిర్వహించడం, మొక్కలు నాటటం, తరగతి గదులను, వసతి గదులను శుభ్రపరచడం తదితర కార్యక్రమాలతో స్వచ్ఛ గురుకులంను వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసిన ఎంపిపి లక్కినేని అలెఖ్య, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులకు విద్యార్థినీ విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిపి అలెఖ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని, గురుకుల పాఠశాలను స్వచ్ఛ గురుకులంగా తీర్చిదిద్ది జిల్లాలోనే ఆదర్శ గురుకుల పాఠశాలగా అడవిమల్లేలను ఉంచాలని అన్నారు. జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని ప్రజాప్రతినిధులుగా మా నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ పాలకవర్గం అడవిమల్లేల తరపున సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, పాలకవర్గ సభ్యులు జొన్నలగడ్డ రామకృష్ణ, జొన్నలగడ్డ నర్సమ్మ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, అధ్యాపక బృందం జ్యోతి, అనిత, లత పాల్గొన్నారు.

## రెండు లారీల రేషన్ బియ్యం పట్టివేత

*తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



తల్లాడ-దేవరపల్లి రాష్ట్రీయ రహదారిలో రెండు లారీల రేషన్ బియ్యాన్ని సివిల్‌సప్లై అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. దాదాపు రెండు లారీలలో 400 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు అప్పగించిన అనంతరం వాటిని సివిల్‌సప్లై ఎంఎల్ పాయింట్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు నల్లగొండ జిల్లా నకిరేకల్ నుండి ఎపి 31వై 7989 లారీలో 200 క్వింటాళ్లబియ్యం వస్తున్నట్లు సమాచారం రాగా బిల్లుపాడు సమీపంలో ఆరేబి గార్డెన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ లారీని గుర్తించటం జరిగిందని లారీలో ఉన్న శనగన శ్రీను, మట్టా సాయిబాబాపై కేసు నమోదు చేయడం జరిగిందని అదేవిధంగా ఎపి 29 యు 9810 లారీ వరంగల్ జిల్లా అవిలెన్ గ్రామం నుండి కాకినాడ పోర్టుకు తరలిస్తుండగా దానిని కూడా పట్టుకుని లారీలో ఉన్న అంకెల వెంకటేష్, అయితా కృష్ణలపై క్రిమినల్ కేసులు నమోదుచేసినట్లు చెప్పారు ఈ దాడుల్లో డిఎస్ఓ రాజేందర్, సివిల్‌సప్లై డిటిలు రాంచందర్‌రావు, సత్యనారాయణ, ఎండి అబ్దుల్‌నిసార్, ఆర్ఐలు కిరణ్, ఎ మధులు పాల్గొన్నారు

## అన్నదానం ప్రారంభించిన ఎంపిపి దొడ్డా



*తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలోని నరసింహారావుపేటలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. తల్లాడ ఎస్సై సురేష్‌తో కలసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు ప్రభుత్వ నిబంధనల మేరకు వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహనరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శీలం కోటారెడ్డి, తెరాస నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, నరసింహారావు, శనక్కాయల సత్యం, పులి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన రాధిక



*తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

3 సంవత్సరాల క్రితమే లెక్చరర్‌గా విధుల్లో చేరి ఉత్తమ లెక్చరర్‌గా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దగ్గుల రాధిక విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,హోం శాఖా మంత్రి మహామూద్ అలీ, విద్యుత్ శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ , గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ ఆయాచితం శ్రీధర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సోమవారం హైద్రాబాద్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడకు చెందిన దగ్గుల రాధిక అవార్డు అందుకున్నారు రాధిక స్వగ్రామం జనగాం జిల్లా అప్పిరెడ్డిపల్లి, తల్లాడకు చెందిన దగ్గుల చంద్రశేఖరరెడ్డితో వివాహం జరిగింది. ప్రస్తుతం రాధిక బల్లేపల్లిలో వైస్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ ఏకనామిక్స్ లెక్చరర్‌గా బోధిస్తున్నారు మొన్నటివరకు మధిర ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేసిన రాధిక విద్యాబోధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రస్థాయిలో అవార్డురావడం పట్ల దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, దగ్గుల శివారెడ్డిలు హర్షం వ్యక్తం చేసారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్య చేసుకున్న స్వర్ణలత అంత్యక్రియలు పూర్తి

*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*



ఆత్మహత్య చేసుకున్న రఘునాథగూడెం గ్రామపంచాయితీ కార్యదర్శి స్వర్ణలత అంత్యక్రియలు సోమవారం పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల గ్రామపంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆమె సేవలను కొనియాడుతూ వీడ్కోలు పలుకుతూ స్మరించుకుంటూ నివాళులర్పించారు. స్వర్ణలత పంచాయితీ కార్యకలాపాలలో చేసిన సేవలను గుర్తించి జిల్లా స్థాయి అధికారులు ఉత్తమ కార్యదర్శిగా ప్రశంసలు అందుకున్నారు. జోహార్లర్పిస్తూ కన్నీరు పెడుతూ నివాళులర్పించారు.

## కౌలు రైతు ఆత్మహత్య

*కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

బోటితండా పంచాయతీ చింతలతండాకు చెందిన బానోతు శంకర్(34) పురుగుమందు తాగి చికిత్స



పొందుతూ సోమవారం మృతి చెందాడు. తండ్రి బానోతు వీరన్న పోలీసుస్టేషన్‌లో సోమవారం పిర్యాదు చేసాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. చింతలతండాకు చెందిన శంకర్ రేలకాయలపల్లికి చెందిన భూక్యా రామచంద్రు వద్ద 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని గత ఏడాది మిర్చి సాగు చేసాడు. తెగుళ్ల బారిన పడిన మిర్చి తోట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలో ఈ ఏడాది మిర్చి సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేసి నారుపోయగా కుళ్ల తెగులు వచ్చి నారు పాడైపోయింది. దీంతో మరల మిర్చి నారు కొనుగోలు చేయడానికి అప్పు కోసం ప్రయత్నించగా ఎక్కడా లభించకపోవడంతో ఈనెల 4న ఉదయం చేను వద్దకు వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోయేసరికి కుటుంబసభ్యులు వెతికారు. చేను వద్ద పురుగుమందు తాగి పడిపోయి ఉండటాన్ని ఓ రైతు చూసి ఇరుగుపొరుగు వారి సహాయంతో వైద్య చికిత్సకోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## టైలర్స్ యూనియన్ అధ్యక్షులుగా మదీనాభాయ్



*సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్టీఆర్ కాలనీకి చెందిన మదీనాభాయ్ అధ్యక్షులుగా, వైస్ ప్రెసిడెంట్‌గా బుడేన్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, వైస్ ప్రెసిడెంట్‌ను మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కోడూరి సుజాతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ ప్రముఖులు వేదులాపురపు వెంకటేశ్వరరావు, చారి, నసీమ్, తదితరులు పాల్గొన్నారు.

## "పిచ్చయ్య" కు చిత్ర కళారత్న బిరుదు ప్రధానం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



పట్టణానికి చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు పల్లం పిచ్చయ్యకు ఆది వారం రాత్రి హైదరాబాదులో చిత్ర కళారత్న బిరుదును హైదరాబాదుకు చెందిన శ్రీరామకృష్ణ ట్రస్టు, విశ్వజనని ఫౌండేషన్, ప్రజ్ఞా భారతి ఫౌండేషన్‌లు సంయుక్తంగా చిత్ర కళారత్న బిరుదును ప్రధానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన 44మంది ప్రముఖులను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి వారికి ఆయా సంస్థల నిర్వాహకులు ఈ బిరుదులను గుర్తించి అందజేశారు. పిచ్చయ్యకు కళారత్న బిరుదును ఆ సంస్థలు అంకితం చేయడం పట్ల సృజనా సాహితి సమాఖ్య నిర్వాహకులు రామకృష్ణ, మధుసుధన్‌రాజు, వాసు, పసుపులేటి నాగేశ్వరరావు, ఆడమ్స్ తదితరులు అభినందనలు తెలిపారు.




# అర్హులైన వారికి స్వయం ఉపాధి ఋణాలు మంజూరు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*

స్వచ్ఛ ఆశ్రమ, స్వచ్ఛ గురుకులం పాఠశాల, జూనియర్ కాలేజీలలో సోమవారం నుంచి ప్రారంభమైన మన పాఠశాల మన కాలేజీ సంబంధించిన పనులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా పాల్గొని మన యొక్క పాఠశాలలను శుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసీ మండలాల్లోని గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దదరఖాస్తులు స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరిస్తూ, మిగతా వాటిని సంబంధిత



అధికారులకు పంపుతూ అర్హులైన అదివాసీ గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లులో నమోదు చేసి, అర్హులైన ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలకు స్వయం ఉపాధికి సంబంధించిన రుణాలు అందేలా ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గిరి ప్రజావాణిలో ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత భూసంబంధమైన సమస్యలు, స్వయం ఉపాధికి సంబంధించిన దరఖాస్తులు, ట్రైకర్ సంబంధించిన సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు వచ్చాయని, గిరిజన గురుకులాల్లో సీట్ల కొరకు, ఆశ్రమ పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి తప్పనిసరిగా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఇన్యార్జి, ఆర్‌సిఓ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఐటీడీఏ పరిపాలన అధికారి భీము, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఊటిడీఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి విద్యానికేతన్‌లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*



నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని శాంతి విద్యానికేతన్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమును పురస్కరించుకొని విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సామాన్య ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత భారత



పౌరులుగా తీర్చిదిద్ది విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో పట్టుదలగా చదువుకుని భారతదేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పరాంకుశం సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్స్‌కు సన్మానాలు

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారిచిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు 13 మందికి శాలువలతో, పూలమాలాలతో. బోకేలతో రవికిరణ్ కుమారి, మణి నవమని, ఉమాదేవి, జానకయ్య, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎంవీఎస్ నారాయణ, కెఎస్ఎల్‌వీ ప్రసాద్, మంగయ్య, సుబ్బయ్య, డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు, టి.శివ ప్రసాద్, మురళీ కృష్ణ, కిషన్ రావు, పంపన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి విశేష పూజలు

*చర్ల ప్రభాతవార్త :*

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని పద్మశాలిబజార్‌లో విజయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం బొజ్జ గణపతికి గరిక పూజ నిర్వహించారు. సాయిబాబ టెంపుల్ వేద పండితులు కార్తికేయ శర్మ ఈ క్రతువు నిర్వహించారు. గరిక పూజా కార్యక్రమంలో బండారు భరణికుమార్, ముమ్మనేని సత్యసంపన్, రంగు వెంకటేశ్వర్లు, మాన్యం రవి, గాధంశెట్టి రాజేష్ దంపతులచే పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొజ్జా సాయి ప్రశాంత్, టెంట్‌హౌస్ శ్రీను, చిన్నారి, విగ్రహ దాత రౌతు నర్సింహరవు, రాజేష్, పొలూరి రమేష్, పొలూరి శ్రీను, వెంన్న, శేశెట్టి రాజా, చిట్టిమళ్ల శేషు, రంగు లక్ష్మన్, ఇరసవడ్ల లక్ష్మన్, బొజ్జా ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## అటవీ హక్కుల చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలివ్వాలి

*సారపాక ప్రభాతవార్త:*

2006 అటవీ హక్కుల చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఎం బూర్గంపహాడ్ మండల కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ప్రజా సమస్యలపైన ఇచ్చిన మెమోరాండాన్ని శనివారం అందజేశామన్నారు. 2006లో అటవీ హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే 13 లక్షల ఎకరాలకు గాను 3.5లక్షల మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సాగుదారుల అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా సమస్యల్ని పరిష్కరించే దిశలో చేద్దామని హామీ ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో




కూడా పోడు భూమి హక్కు పత్రాన్ని ఇస్తానని హామీ ఇచ్చారని ఈ సారి అయిన హామీలను నెరవేర్చాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. అనేక సమస్యల తోటి ఇబ్బందులు పడుతున్న ప్రజల్ని ఆదుకోవాలని ఆదివాసి గిరిజనులకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు అందరికీ పట్టాలు ఇవ్వాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వై.అప్పారావు, సెగేం శ్రీను, ఆదూరి నరసరావు, సిహెచ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**-జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ**

*చర్ల ప్రభాతవార్త :*




ఉపాధ్యాయుడు రాజ నీతిజ్ఞుడు తత్త్వవేత్త రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు బండి సత్యనారాయణ అన్నారు. సోమవారం కళాశాలలో యన్.యస్.యస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి బావి భారతానికి సేవ చెయ్యాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో అద్భుత విజయం సాధించాలని, చదువుకున్న కళాశాలకు, పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని యుపిఎస్ సీతారామపురం పాఠశాల నందు తెలంగాణ పిఆర్‌టీయూ దుమ్ముగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పిఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.దశంబాబు ఆధ్వర్యంలో మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులైన మండల విద్యశాఖ అధికారి ఎస్.సమ్మయ్య, యం.సరియ, పీహెస్టింగ్స్, వి.శోభకుమారి, నర్సాపురం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు కే.వీ.కాంతారావు, తదితరులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కే.వీ.వరప్రసాద్, డి.శ్రీనివాసరావు, నాగరాజు, వంశీ, సీతారాం, మోహన్, మల్లికార్జున్, కృష్ణమూర్తి, జ్యోతి, మహిత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రమేష్ కుటుంబానికి చిరు సాయం

*చర్ల ప్రభాతవార్త :*



ఇటీవల గోదావరిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన లింగాపురం వాసి పరవా రమేష్ కుటుంబానికి కాకతీయ ఒకేషనల్ కళాశాల మిత్రులు సోమవారం జరిగిన రమేష్ దశ దిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.12వేల నగదు కుటుంబ సభ్యులకు అందించారు. అన్నివేళలా కుటుంబానికి ఆసరాగా ఉంటామని ఆనాటి మిత్రులు భరోసా కల్పించారు. ఈ వితరణ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు, మీసాల కేశవరాజు, నాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులు చేస్తారా

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గత ఏడున్నర సంవత్సరాలుగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులకు ప్రమో షన్లు ఇవ్వ కుండా, పర్య వేక్షక అధికా రుల పోస్టులు నింప కుండా,



జాతీయ స్థాయిలో తెలంగాణ విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నా, పట్టించుకోకుండా శాంతియుతంగా ఉపాధ్యాయ దినోత్సవం రోజున నిరసన తెలుపాలనుకున్న టిపీటీఎఫ్ నాయకులను ప్రభుత్వం ముందస్తు పేరుతో అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.రాజు ఖండించారు. అరెస్టులు కాదు, బదిలీలు ప్రమోషన్ల పట్ల, 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం పట్ల, సిపిఎస్ రద్దు పట్ల, విద్యార్థులకు సమయానికి యూనిఫామ్‌లు పుస్తకాల సరఫరా పట్ల, నాణ్యమైన విద్య ప్రమాణాలు నెలకొల్పడంలో పర్యవేక్షక పోస్టుల నియామకం పట్ల, ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తే బాగుంటుంది అన్నారు. నిర్మల్ జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షుడు ఏ.విజయ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# డీజిటల్ మొబైల్ బ్యాంకింగ్ ద్వారా నగదు రహిత లావాదేవీలు



*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
బోనకల్‌లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సోమవారం సీతానగరంలో నాబార్డ్ వారి ఆర్ధిక సహాయంతో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ బి సీతారాములు మాట్లాడుతూ బ్యాంకు వారు అందించు రూపే ఏటీఎం కార్డు ద్వారా జరుగు లావాదేవీలు వలన పొందే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన భీమా, పెన్షన్ పాలసీల గురించి, ఒక వ్యక్తికి ఒకటి కంటే, ఎక్కువ ఖాతాలు ఉన్నయో, ఒక ఖాతాకి ఫోన్ నెంబర్ లింక్ చేసి, మిగతా పొదుపు ఖాతాలను ముగించుట, పొందు ప్రయోజనాల గురించి గ్రామాల్లో బ్యాంకు మిత్ర చేయు సేవలు, వాటిని ఉపయోగించుకుంటే సమయం, రవాణా ఖర్చులు మిగులుతాయన్నారు. చిన్న మొత్తంలో పొదుపు చేయటం వలన, బావి జీవితంలో ఉపయోగపడుతుందన్నారు, ఎస్బిఐ లైఫ్, యాక్సిడెంటల్, హెల్త్, క్రాప్ ఇన్సూరెన్స్ గురించి వాటిలో చేరటం వలన ప్రయోజనాలు, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి, ఇంకుడు గుంట, పొలంలో చిన్నపాటి చెక్ డ్యాంలు నిర్మించుకోవటం వలన ప్రభుత్వం ద్వారాపొందు రాయితీలు, మొక్కలు నాటుట వలన పొందు ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోఖమ్మం ఎప్ఎల్‌సిడి మోహన్‌రావు, గ్రామ దీపిక జ్యోష్న, ఖాతాదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## భరత్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



*మధిర, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
పట్టణంలోని భరత్ విద్యాసంస్థలలో సోమవారం డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డా॥ సర్వేపల్లి రాదాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, డిబేట్, క్విజ్, వ్యాసరచన పలు రకాల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకటరెడ్డి, విద్యాలత ఉపాదత్యాయులను చరవాణి ద్వారా అభినందించారు. విద్యాసంస్థల అభ్యున్నతికి విద్యార్థుల భవిష్యతునత కోసం ఉపాధ్యాయులు పడుతున్న కఠోర శ్రమను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, రవీంరద్‌రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు, అజీమ్, సుధాకర్, రాజు, త్రివేణి, భవాని, ప్రియాంక, రాజ్యలక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె



*మధిర, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు జీవిత భీమా ఏజెంట్లు సోమవారం సమ్మె నిర్వహించారు. స్దానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మెకు మద్దతుగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, తెరాస నాయకులు డా॥ కేవీఆర్ రాంబాబు తదితరులు వెరువెరుగా వీరిఇక సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఉద్యోగస్తులు కోరుతున్న న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు చేయాలని ఏజెంట్లకు గ్రాట్యూటీ రూ. 20లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏజెంట్ల కమిషన్ 2013-16 ఐఆర్డీ, ఎ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం చెల్లించాలన్నారు. ఏజెంట్లు అందరికి మెడి క్లయిమ్ వర్తింపచేయాలని కోరారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం, కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ స్కీంలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.



## జన సందోహం మధ్య రమేష్ అంత్యక్రియలు

*చింతకాని, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*



ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చాట్ల రమేష్ అంత్యక్రియలు భారీ జన సందోహం మధ్య సోమ్వవారం నిర్వహజం చారు. రమేష్ మృత దేహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు టీఆర్ ఎస్ జిల్లా నాయకఉలు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీఆర్ఎస్ జిల్లా నాయకులు కోట రాంబాబు అంత్యక్రియలకు ఆర్ధిక సాయం అందించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మండలంలో పేరు ప్రఖ్యాతులు గాయించిన వ్యక్తి చాట్ల రమేష్ అలాంటి ఉద్యమ నాయకుడు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు వంగూరి ఆనందరావు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఏపూరి వెంకటేశ్వర్లు, ఈదయ్య సిన్ని, శ్రీనివాసరావు, సునీల్ మాదిగ, లకనక వెంకటేశ్వర్లు, కొమ్ము జాన్‌రాజ్, కొల్లిపావనం, కోట రవి, చింతకాని టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పెంట్యాల పుల్లయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీను, సర్పంచ్ చాట్ల సురేష్, ఎంపీటీసీ భగవాన్, శేఖర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ తదితరులు నివాళులర్పించారు.

## ఛాలెంజ్ మంత్ శిక్షణ ప్రారంభం



*మధిర, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత సంస్ద ఉద్యోగులతో పాటు ప్రజలపై కూడా ఉన్నదని అదికారులు అభిప్రాయపడానదరు. టీఎస్ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా అనినన డిపోలలో నిర్వహిస్తునన చాలెంజింగ్ మంత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మధిర ఆర్టీసీ డిపోలో "ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం" శిక్షణా తరగతులుగా ప్రారంభించారు. నెల రోజుల పాటు జరిగే ఈ శిక్షణా తరగతులలో తొలిరోజు సంస్ద ముందున్న లక్ష్యాలు, సంస్ద ఆర్దిక స్దితిగతులు, ప్రయాణీకులతో సిబ్బంది నడుచుకోవాల్సిన తీరు, సమయపాలన పాటిసూనత బస్సులను నడుపుట గురించి టీఎస్ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం వివరించారు. తరగతులకు అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ ప్రసంగిస్తూ అసలు ఆర్టీసీ బస్సులు నడపాల్సిన అవశ్యకత, ప్రజలకు ఆర్టీసీతో ఉన్న అనుబంధం గురించి తెలియజేస్తూ, డ్యూటీలలో సిబ్బంది ఎదురుకుంటున్న సవాళ్ళు మానసిక ఒత్తిళ్ళు గురించి, వాటిని తగ్గించుకోవడానికి పాటించవల్సిన పద్దతులు వివరించారు. ఈ శిక్షణా తరగతులలో డ్రైవర్‌లు, కండక్టర్‌లు, ఆఫీస్, గ్యారేజ్ సిబ్బంది, ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ

*మధిర, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
పట్టణంలోని సుందరయ్యానగర్ శ్రీకాణిపాక వరసిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన పూజాకార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం మధిర సీఐ వడ్డేపల్లి మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై సోమసతీష్‌కుమార్, రూరల్ ఎస్సై నరేష్, కమిటీ సభ్యులు మల్లాది హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఉపాధ్యాయ గురువులకు సన్మానం



*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
ఆళ్ళపాడు హైస్కూల్ హెచ్ఎం రమేష్ అద్యక్షతన జరిగిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు కూరకుల వెంకయ్య, ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కారం చేశారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును మార్చేదిశగా విద్యార్థులు విద్యను అభ్యసించే నాటి తరానికి గుర్తుండే విధంగా నేటితరం బావి పౌరులుగా ఉపయోగపడాలని కొనియాడారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలకు అందరికి శాలువాతో సత్కారం చేశారు. హెచ్ఎం రమేష్ నైపుణ్యత కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా బహుమతులు అందచేయించారు. ఈ కార్యక్రమంలో రవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, బి రమేష్, రవికుమార్, పుష్పవల్లి శ్రీదేవి, సుభాని, సరోజ పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్స్‌డే వేడుకలు

*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*



ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్‌లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆద్వర్యంలో టీచర్స్‌డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ నళినిశ్రీ అడా॥ సర్వేపల్లి రాదాకృష్ణన్ పటాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రిన్సిపల్, లైబ్రేరియన్ నక్కా ప్రసాద్ బాబులు బహుమతులను అందించారు. కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సెకండ్ ఇయర్‌లో అత్యధిక మార్కులు సాదించిన పండుగ పూజితకు రూ. 5వేలు నగదు బహుమతిని అందించారు. వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిపికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఉన్నం రామకృష్ణ, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంతో పాటు పాఠశాల నిర్వహణ బాధ్యతలు చేపట్టి సందడి చేశారు. విద్యార్థులకు ప్రధానోపాద్యాయులు బహుమతులు అందజేవారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బి రత్నకుమారి, ఎస్ఎంసీ చైర్మన్ గుగులోత్ నాగేశ్వరరావు, సర్పంచ్ భూక్యా సైదానాయక్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శైలజ, విజయలక్ష్మీ, సుశీల, సురేష్, రాఘువాచార్యులు, ఝాన్సీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు టూ టౌన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మధిర, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*
విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిర్వహణ చేయనున్న నేపథ్యంలో మంగళవారం మధిర పట్టణంలోని ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏఈఎస్ అనిల్‌కుమార్ తెలిపారు. వైరా రోడ్డులోని పాత రూరల్ పోలీస్ స్టేషన్, శాంతి థియేటర్, రెడ్డి గార్డెన్స్, కృష్ణబార్ వద్ద ఉన్న ట్రాన్స్‌పార్మరల పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని మధిర పట్టణ ఏఈ తెలిపారు.




## గిరిజన భూములకు రక్షణ కల్పించాలని వినతి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి, పూసుగూడెం రెవెన్యూ పరిధి సీతారాంపురంలో ఉన్న సర్వేనంబర్ 241లోని గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని జేఏసీ ఆదివాసీ సంఘం నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సుమారు వంద ఎకరాల భూమి గిరిజనేతరులు కబ్జా చేసుకొని సాగు చేస్తున్నారని, నోటీసు జారీ చేసి విచారణ చేపట్టి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షుడు ఊకె ముక్తేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సోయం బాబురావు, జీఎస్ఎస్ రాష్ట్ర కన్వీనర్ బాడిశ బిక్షం, కుర్సం రమేష్, ఆరెం ప్రశాంత్, సోయం కృష్ణకుమార్, కోండ్రు భాస్కర్, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, తాటి నాగరాజు, కోండ్రు పద్మ, ఊకె పెద్దమ్మాయి పాల్గొన్నారు.



## వలస ఆదివాసులకు సౌకర్యాలు కల్పించాలి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



వలస ఆదివాసులకు సౌకర్యాలు కల్పించాలని ఎన్డీ నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. మండలంలోని ఎలుకలొడ్డు గ్రామసమీపంలో గత రెండేళ్లుగా నివాసం ఉంటున్న వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. నాయకులు ఏదులాపురం గోపాలరావు, మడివి కిశోర్, చుక్కయ్య, సునీల్, నంగా, ముయు, ఉంగా, జోగయ్యలు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల్లో ఎమ్మెల్యే పూజలు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో ఉన్న గణేష్ మంటపాలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతినగర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏరియా పరిధిలోని జీకేవోసీ ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు సోమవారం ప్రశాంతినగర్ పంచాయతీలో ఉచిత మెడికల్ శిబిరాన్ని నిర్వహించారు. సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, డాక్టర్ జేతరాం పాల్గొన్నారు.

## ఆడెపు నర్సయ్య మృతికి సంతాపం

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల పరిధిలోని పాండు రంగాపురం గ్రామానికి చెందని యాదవ సంఘం నాయకుడు ఆడెపు నర్సయ్య ఇటీవల మరణించారు. సోమవారం జరిగిన దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పూసల విశ్వనాథం, కాంపెల్లి కనకేష్, వేలునఉపల దామోదర్, కొట్టి వెంకటేశ్వర్లు, మార్గం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న ఆనంద మహోత్సవం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



ఈ నెల 11వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిలో జరగనున్న ఆనంద మహోత్సవానికి అభిమానులు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని సిద్దార్థ యోగా విద్యాలయం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఏపీఏ అబ్దుల్‌కలాం జాతీయ అవార్డు గ్రహీత ఇవింగ్ చరక బిరుదాంకితుడు డాక్టర్ రామచంద్ర నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య, సుగుణారావు, మహ్మద్ ముస్తఫా, రాయి లక్ష్మీ, రాజశేఖర్, సుమిత్రా దేవి, మనస్విని, దయాసాగర్, చంద్రావతి, భాస్కర్, చందు, నాగచరణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఎస్‌బీఐ మేనేజర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు, ఉమామహేశ్వరి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణచారీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్,బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్స్‌డే

*ములకలపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

మండలంలోని చాపరాలపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్ రాథోడ్, టీచర్లు రాథాబాయ్, సరోజ, అంగన్‌వాడీ టీచర్ సుకన్యలు పాల్గొన్నారు.



## కూలీలైన్ పాఠశాలలో టీచర్స్‌డే

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



కూలీలైన్ ఉన్నత పాఠశాలలో టీచర్స్‌డే వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు అభినందనలు తెలిపారు. రిటైర్డ్ హెచ్‌ఎం జీవీబీ ప్రసాద్, హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, రామారావు, విక్టోరియా, రజిత పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణాధికారికి సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



భద్రాద్రి సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్‌ఎఫ్ భీమాను సోమవారం సన్మానించారు. అటవీశాఖ సర్కిళ్ల పునర్వ్యవస్తీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి సర్కిల్‌కు తొలి అధికారిగా ఆయనను నియమించడం సంతోషంగా ఉందని జిల్లా అటవీ అధికారి లక్ష్మణ్‌రంజిత్ నాయక్ అన్నారు. ఎఫ్‌డీవోలు అప్పయ్య, దామోదర్‌రెడ్డి, బాబు, మంజుల, జిల్లాలోని అటవీ అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే

*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొల్లోరిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించి శాలువ కప్పి సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాసరావు, ఆరుద్ర సత్యనారాయణ, ఇంటూరి రవి, లయన్ పుట్టా నాగేశ్వరరావు, పోట్రు సతీష్, లయన్ రాచకొండ యశ్వంత్, కాటా నవీన్, కత్తి శ్రీను , హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**- వైస్ ఎంపీపీ రూపంలో ఎమ్మెల్యేకు నిరసన**

**- జాబితాలో తన పేరు లేదంటూ వృద్ధుల ఆందోళన**

*సుజాతనగర్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కారాౣలయంలో నూతన ఆసరా పింఛన్ల కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతీ కుటుంబంలో ఒక్కరికీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు. కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. నా తుది శ్వాస ఉన్నంత వరకు నా జీవితం ప్రజాసేవకే అంకితం అని అన్నారు. నేనెవరికీ భయపడనని, నాకు ప్రజలే దేవుళ్లని చెప్పారు. అనంతరం మండలంలోని 20 పంచాయతీల్లో నూతనంగా మంజూరైన 760 ఆసరా పింఛన్ల లబ్దిదారులకు అందించారు. త్వరలో సుజాతనగర్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

- వైస్ ఎంపీపీ రూపంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ...

ఆసరా పెన్షన్‌ల కార్యక్రమం జరిగినంత సేపు వైస్ ఎంపీపీ అనీత రూపంలో ఎమ్మెల్యేకు నిరసన ఎదురైంది. ఒప్పంద ప్రకారం తనకు పదవీ అప్పగించాలని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే ఎంత వారించినా ఆమె వినకపోగా, న్యాయం చేస్తానని ఎమ్మెల్యే ఎంత చెప్పినా వినకుండా ఎమ్మెల్యే కాన్వాయ్ ఎక్కే సమయంలో అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ఎంపీపీ వర్గాన్ని పిలిచి ఇది మంచి పద్దతి కాదని, ఇరు వర్గాల వారు కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. 10వ తేదీన ఇరు వర్గాల వారు తన వద్దకు వస్తే మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని, కొత్త ఆసరా పింఛన్ల జాబితాలో తమ పేరు లేదని ధరఖాస్తు చేసుకున్నప్పటికీ తమకు పేరు ఎందుకు రాలేదని కొంతమంది వృద్దులు ఎమ్మెల్యేకు తమ సమస్యను విన్నవించగా ఎవరైతే పెన్షన్ రాని వారు ఉన్నారో వారికి మూడు రోజులు మరోసారి ధరఖాస్తు చేసుకుంటే వారికి పెన్షన్లు ఇచ్చే విధంగా కృషి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, చైర్మన్ మండె వీరహన్మంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బానోత్ అనీత, ఎంపీవో ఖాన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.








## హెచ్ఆర్‌పీవీఏ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం

*చుంచుపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



వరల్డ్ యునైటెడ్ హ్యూమన్ రైట్స్ (హెచ్ఆర్‌పీవీఏ) చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌హెం జే.లక్ష్మి పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. టీచర్లు శ్రీనివాస్, శాంసంగ్, నరసింహారావు, వీరస్వామి, మధుబాబులు పాల్గొన్నారు.

## ఏరియావర్క్‌షాప్‌లో జనరల్ మజ్దూర్ యూసుఫ్ సంతాపసభ

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తూ మృతి చెందిన మహ్మద్ యూసుఫ్ సంతాప సభను సోమవారం నిర్వహించారు. హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ నేతృత్వంలోపిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతీ ఉద్యోగి పిరియాడిక్ మెడికల్ ఎగ్జామ్‌కి వెళ్లి వారి ఆరోగ్యం హెల్దీగా ఉందా లేదా చెక్ చేసుకోవడం వల్ల వారికి, వారి కుటుంబానికి ఎంతో మంచిదని అన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులు కూడా ఉద్యోగిపైన ఆధారపడి ఉంటారని, ఆరోగ్యంతో ఉంటేనే ఉద్యోగం చేసే క్రమంలో ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఇంజనీర్లు బోడా శంకర్, ఉపేందర్‌బాబు, రపిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా, వై.రవి, పీఆర్‌సీ రెడ్డి, సామ్యూల్ సుధాకర్, వేణు, అల్లివిల్సన్, ఐమన్స్, ఖాజాపాషా, పద్మావతి, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## లోతువాగు రైతు వేదికలో గురుపూజోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

జిల్లా వ్యవసాయశాఖలో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ శిక్షణ కార్యక్రమాన్ని లోతువాగు రైతువేదికలో నిర్వహిస్తున్నారు. డీలర్లు నాల్గవ బ్యాచ్ ఆధ్వర్యంలో సోమవారం గురుపూజోత్సవం జరిపారు. జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డీఏఎస్‌ఐ ఫెసిలిటేటర్ దామోదర్‌రెడ్డి, డేవీడ్‌జైపాల్, ఏడీఏ టెక్నికల్, లాల్‌చంద్, ఏవో టెక్నికల్ దీపక్ ఆనంద్, రంజిత్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విత్తన, క్రిమి సంహారక, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## ఘనంగా టీచర్స్‌డే వేడుకలు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*



పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జూలూరుపాడులో సోమవారం టీచర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్స్‌డే

*చంద్రుగొండ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఉండేటి ఆనందకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చంద్రుగొండ జెడ్పీటీసీ వెంకటరెడ్డి, ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సుధాకర్, పద్మావతిలు పాల్గొని టీచర్లను సన్మానించారు., పిల్లలకు తల్లిదండ్రులు జన్మనిస్తే వారి జీవితాలను, భవిష్యత్తును తీర్చిదిద్దేది మాత్రం ఉపాధ్యాయులేనని అన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయురాలు మంజుశ్రీని సన్మానించారు.

## జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష 'కీ' విడుదల

*కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 177 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షకు సంబంధించిన ఏ, బీ, సీ, డీ ప్రశ్నాపత్రాల 'కీ' పేపర్‌ను సోమవారం ఉదయం 11 గంటలకు సింగరేణి వెబ్‌సైట్‌లో విడుదల చేసినట్లు జీఎం పర్సనల్ (వెల్ఫేర్, రిక్రూట్‌మెంట్) బసవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాత పరీక్ష 'కీ'పై అభ్యంతరాలు ఉన్న వారు బుధవారం ఉదయం 11 గంటలలోపు సింగరేణి వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్, పుట్టినతేదీతో లాగిన్ అయి సమర్పించాల్సి ఉంటుందన్నారు. పూర్తి ఆధారాలతో సమర్పించిన వాటినే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

## ఆర్టీసీని మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ రథచక్రాలు ఆగితే జనజీవనం స్తంభించిందని, తెలంగాణ కోసం ఆర్టీసీ రథచక్రాలు సహితం ఆగిపోయాయని, తెలంగాణ కోసం పోరాడిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం మర్చిపోయిందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కావాలని పోరాటం చేసిన ఆర్టీ కార్మికులకు, తెలంగాణ వద్దు అని అడ్డు చెప్పిన ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల వేతన వ్యత్యాసం 100 శాతం ఉందని, రాష్ట్రంలోని 49,674 మంది ఆర్టీసీ కార్మికులకు వెంటనే రెండు పీఆర్‌సీలు, ఏడు డీఏలు, పెండింగ్ బాండ్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహ్మద్ సలీం ఖురేషి, యువజన విభాగం అధ్యక్షుడు మేఘ్యా నాయక్, రవి కిరణ్, దేవరాజ్‌లు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**మహోన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి**

**మణుగూరు ఏరియా జీఎం**

**జి.వెంకటేశ్వరరెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:* మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థల వారు అధ్యాపకులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరు సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని, సమాజం సక్రమ, అభివృద్ధి పథంలో పయనించడానికి గురువే కారణమని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్‌లో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రుల తరువాత గురువు మనల్ని తీర్చిదిద్దుతారని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. గురువుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్న సీఎం కేసీఆర్



*పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:* తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్న కారణజన్ముడు సీఎంకేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో మంజూరైన 920 మంది లబ్ధిదారులకు ఆయన ఆసరా పింఛన్ కార్డులను అందించారు. పాత ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తన హయాంలోనే నియోజకవర్గంలో శాశ్వత కార్యక్రమాలు చేపట్టానని, తాను మాటలు చెప్పే వాడిని కానని, చేతలతో అభివృద్ధి చేసేవాడినని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జెడ్పీటీసీ బరపటి వాసు, ఎంపీపీ సరస్వతి, వైస్ ఎంపీపీ గురవయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కనకేష్, మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛవిద్యాలయ పురస్కార్ అందుకున్న ప్రధానోపాధ్యాయుడు

**-రాష్ట్రంలో మొదటిస్థానంలో**

**నిలిచిన బండారుగూడెం**

**ప్రాథమికోన్నత పాఠశాల**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డుల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్, డైరెక్టర్ దేవసేన ఆధ్వర్యంలో శాసనసభ్యులు జనార్ధన్‌రెడ్డి, రఘోత్తమరెడ్డి చేతులమీదుగా ఈ అవార్డును ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 26 పాఠశాలలు ఈ స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపిక అవ్వగా అందులో బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల 5స్టార్ రేటింగ్‌తో ప్రథమ స్థానంలో నిలిచింది. స్వచ్ఛ పురస్కార్‌కు అన్ని విధాల అర్హత సాధించి ఈ అవార్డును కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో పాఠశాలలకు ఇచ్చే స్వచ్ఛ పురస్కార్ అవార్డుకు ఈ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావు, సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని హంగులతో తీర్చి దిద్దామని, నాలుగు సంవత్సరాల కృషి ఫలితంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పురస్కార్ అవార్డుకు ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఆనందంగా ఉందని ఈ అవార్డు కైవసం చేసుకోవడానికి అన్ని విధాల సహకరించిన ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛ ఆశ్రమ వసతి గృహాల కార్యక్రమం ప్రతి రోజు నిర్వహించాలి

**-ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం(ఐటీడీఏ) ప్రభాతవార్త :* ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ, వసతి గృహాలలో స్వచ్ఛ ఆశ్రమ వసతిగృహాల కార్యక్రమం ప్రతిరోజు వారం రోజుల పాటు నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత హెచ్ఎంలకు ఆదేశించారు. సోమవారం నాడు బీఈడీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ ఆశ్రమ, వసతి గృహాలు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మన పాఠశాలకు సంబంధించిన పరిసరాలు, వంటశాల, డార్మెంటరీ, డైనింగ్ హాలు పాఠశాలలోని పరిసరాలు డ్రైనేజీలు బాత్రూములు టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పాఠశాలల్లో కానీ వసతి గృహాలలో కానీ ఏమైనా చిన్న చిన్న మరమత్తులు ఉంటే పాఠశాలకు విడుదలైన నిధుల నుండి చేయించుకోవాలని వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల చుట్టూ మురికినీరు నిల్వ ఉండకుండా చూడాలని నీరు నిలవ ఉన్న చోట లార్వా చెల్లించాలని లాగే పాఠశాలపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి తరగతి గదిలో మస్కిటో కాయిల్‌ను సంబంధించిన మిషన్స్ అమర్చాలని ఈనెల 11వ తారీకు వరకు పాఠశాలను అపరిశుభ్రత లేకుండా శుభ్రంగా ఉండేలా పిల్లలతో పాటు ఉపాధ్యాయులు, గ్రామంలోని ప్రజలతో కలిసిమెలిసి ఉండి స్వచ్ఛందంగా బాగు చేయించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి, ఏసిఎంఓ రమణయ్య, ఏటిడివో నరసింహారావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ రాఘవేంద్రరావు



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:* మణుగూరు డీఎస్పీగా ఎస్వీ రాఘవేంద్రరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఇంటిలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా పని చేస్తూ బదిలీపై మణుగూరు వచ్చారు. ఈ సందర్భంగా మణుగూరు సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మర్యాద పూర్వకంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మోహన్‌బాబు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*



మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తేజావత్ మోహన్ బాబు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ, పర్యటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తేజవత్ మోహన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, నా బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు, ఎస్‌డిసి చైర్మన్ కైపు సుబ్బారామిరెడ్డి, అధ్యక్షులు మేడం లక్ష్మీనారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, ఎస్ఎంసి చైర్మన్ బండారి స్వప్నలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు జనార్ధన్ రెడ్డి, నర్సి రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు దేవసేన, నవీన్ మిట్టల్, జెడి సర్వీసెస్ మదన్మోహన్, వెంకట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 18వ రోజుకు చేరుకున్నాయి. టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖమ్మం పార్లమెంటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుల్లూరి బ్రహ్మయ్య, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలియజేశారు. అనంతరం పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రులతో మాట్లాడి బూర్గంపహాడ్ గోదావరి ముంపు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గోదావరి ముంపు బాధితులకు తక్షణ సహాయం కింద ప్రభుత్వం అందించే రూ.10వేల పరిహారాన్ని ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష జేఏసీ నాయకులు కన్వీనర్ కెవి.రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీనువాసరావు, మహిళా కన్వీనర్ కుంజా వెంకటరమణ, ఎస్కె గౌస్య బేగం, మహిసాక్షి రామసీత, మహాదేవ గోవిందమ్మ, ఎంఎ నజీరన్, కమిటీ సభ్యులు తదితరులు మాజీ ఎంపీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బూర్గంపహాడ్ మండలాన్ని పోలవరం బాధిత ముంపు మండలంగా గుర్తించి ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.




## రెజోనెన్స్ఇన్‌ఫోలో గురుపూజోత్సవం

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం వీడియోస్ కాలనీ రెజోనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో టీచర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్లు నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్‌లు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీనివాసనగర్‌లోని రెజోనెన్స్ ఎస్వీఎం పాఠశాలలో కూడా టీచర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితానికి మార్గదర్శకుడైన గురువులను పూజించటం వల్ల మంచి మార్గానికి పునాదులు వేయటంతో పాటు మంచి నడవడిక అలవర్చుకొని పెద్దలను గౌరవించటం, ఉన్నత విలువలతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.పి.ఐ.(ఏ) పార్టీ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 5



ఆర్.పి.ఐ(ఎ) పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ నకిరికంటి సంజీవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆర్.పి.ఐ.(ఏ) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైగళ్ల నాగేశ్వరరావు పాల్గొని కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గడపగడపకు పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేస్తామని రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతామని అన్నారు. ప్రతి గ్రామంలో నియోజకవర్గం, మండలాల కార్యకర్తలను ఏర్పాటు చేసుకుంటామని అంబేద్కర్ కన్న కలలను నిజం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా కన్వీనర్ నర్సింహాచారి, కోకన్వీనర్ ఎస్.కె.బాజీ, పాలేరు నియోజకవర్గ కన్వీనర్ శంకర్‌రావు, కోకన్వీనర్ రవి, వైరా నియోజకవర్గ కన్వీనర్ జి.రాజేందర్, కోకన్వీనర్ జి.ఆంటోని, మధిర నియోజకవర్గ కన్వీనర్ ఎన్.సీతారాములు, కోకన్వీనర్ ఓర్సు నాగరాజు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ ముదిగొండ రాములు, కోకన్వీనర్ వెక్కిరాల రాంప్రసాద్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు గుంతేటి వీరభద్రం, భాస్కర్, అఖిల్, ఉపేందర్, రవి, ఉషా, భవానీ, వీరన్న, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం

పాల్వంచ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని సిద్ది విఘ్నేశ్వరుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. చలువాది ప్రకాష్, పెండ్యాల కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, దాసరి రాము, దోగిపర్తి సతీష్, రాకేష్, రాజేష్, వంశీ, ఆరెంజ్ శ్రీనివాస్, కటుకూరి సుధాకర్, నాగరాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకం ఫ్యాన్సీ జనరల్‌స్టోర్‌ను ప్రారంభించిన కలెక్టర్

ఖమ్మం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ స్థానిక గట్టయ్య సెంటర్ వద్ద దళితబంధు లబ్ధిదారుడు జి.సత్యసంపత్ పథక లబ్ధితో ఏర్పాటు చేసిన జేమ్స్ మెడికల్, ఫ్యాన్సీ జనరల్ స్టోర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పథక లబ్ధిదారునితో స్టోర్ నిర్వహణ విషయమై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశమని, మంచిగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ అన్నారు. ఈ



సందర్భంగా మధిర ఎంపిడివో విజయ్‌భాస్కర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ స్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ రాష్ట్రపతి శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని టీచర్స్‌డేగా జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం రెజోనెన్స్ స్కూల్‌లో ఘనంగా జరిపారు. విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతగలదో వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రెజోనెన్స్ స్కూల్




విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని అన్నారు. గొప్ప తత్వవేత్తగా పేరుపొంది భారత ప్రథమ పౌరుడిగా బాధ్యతలు పొంది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశారని అన్నింటికంటే ఆయన ఒక మంచి ఉపాధ్యాయుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ, పురుష ఉపాధ్యా యులకు విడివిడిగా వాలీబాల్, కుర్చీలాట, రింగ్ ఆట వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా కళాశాల ఛైర్మన్ గుండా కృష్ణ కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ అధ్యా పకుడు బి.రామచంద్రమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్జేసీ కృష్ణ మాట్లా డుతూ గురువును మించిన దైవం లేదని




ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు తరగతి గది నుంచే క్రమశిక్షణతో ఉన్నప్పుడే గురువు బోధించే బోధనలు అలవర్చుకొని ఉన్నత విలువలతో ముందుకు సాగటానికి దోహదపడతాయన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ప్రిని ్సపల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివప్రసాద్, జి.సుభాష్ చందర్, డి.విక్రమ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

## స్మార్ట్‌కిడ్జ్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో సెల్ఫ్‌గవర్నమెంట్‌డేను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అలరించారు. విద్యార్థులు అన్ని క్లాసుల్లో పాఠ్యాంశాలను బోధిస్తూ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం చిన్నారుల సృజనాత్మకత, ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. శిష్యుల అర్హతను, ప్రతిభను ఎప్పటికప్పుడు అంచనావేసి వారికి ఎలాంటి జ్ఞానం ఇవ్వాలో అందించే వారే నిజమైన గురువులని అన్నారు. సమాజ



గమనాన్ని మార్చేది గురువులేనని, నవ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. నాటి పురాణాల నుండి నేటి కంప్యూటర్ యుగం వరకు కూడా గురువు స్థానం మారలేదని, మొక్కవోని దీక్షతో విద్యార్థులను తీర్చిదిద్దే శిల్పి గురువేనని, కష్టపడి చదివి కృషి పట్టుదల, ఏకాగ్రతతో క్రమశిక్షణతో తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులగా మారి చక్కగా బోధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.






## సింగరేణి జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి.వెంకటేశ్వరరెడ్డిని సోమవారం ఏరియా ఐఎన్‌టీయూసి బ్రాంచి కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూల గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాను, బి.రాజలింగు, ముక్తేశ్వర్‌రావు, డివివి సత్యనారాయణ, శ్రీనివాస్, పెద్ద నాగయ్య, ఎడ్వైజర్, దాసు, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.చిరుమళ్ల ఆశ్రమపాఠశాలలో కరకగూడెం ఎంపిపి రేగా కాళిక,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్.సిబ్బంది సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు సర్వేపల్లి రాదాకృష్ణ ఆదర్శమని,ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంపిపి కాళికను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్‌గా ముస్కు నియామకం

*అశ్వాపురం,సెప్టెంబర్05,ప్రభాతవార్త.*



భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్‌గా పార్టీ రాష్ట్రనాయకులు మండల పరిధిలోని మొండికుంటకు చెందిన ముస్కు శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా ముస్కు మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు,రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌కు,రాష్ట్రప్రచార కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్,బంగారు శృతికి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణకు,జిల్లా ఇంచార్జ్ ఏనుగుల రాకేష్‌రెడ్డికి, మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు వద్దిరాజు రామచంద్రరావుకు,ఇంచార్జ్ కట్టా సుదాకర్‌రెడ్డికి, ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి బాస్కర్‌రెడ్డికి, ఇంచార్జ్ బైరెడ్డి ప్రబాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీకి విధేయుడనై పనిచేస్తూ, అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య మండలకమిటి తరుపున ముస్కుకు అబినందనలు తెలిపారు.

# విద్యతోనే విజ్ఞానం

**ప్రజా ప్రయోజనాల కోసం సమాచార హక్కు చట్టం ఉపయోగించుకోవాలి**

**రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ జి.శంకర్‌నాయక్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:*



విద్యతోనే విజ్ఞానం అని విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ జి.శంకర్‌నాయక్ అన్నారు. ఆయన మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తయారు కావాలన్నారు. సమాజ పురోభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం సమాచార హక్కు చట్టం ఉపయోగించుకోవాలన్నారు. ప్రజాశ్రేయస్సు కోసం చైతన్యం కోసం సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మణుగూరు జెడ్పీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ఆవరణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ జి.శంకర్‌నాయక్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని అనాథ విద్యార్థులకు బ్యాగులు, దుప్పట్లు, షూలు అందజేసి మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు మరో మారు గుర్తు చేశారు. నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో కె.వీరబాబు, సీఐ ముత్యం రమేష్, ఏడీఈ జీవన్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, సామాజిక కార్యకర్త కర్నె రవి, లయన్స్ క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలు ప్రయివేటు పాఠశాలల యాజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

*అశ్వాపురం,సెప్టెంబర్05,ప్రభాతవార్త.*



భారతరత్న,మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలను సోమవారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్ధులకు వ్యాసరచన, సాంస్కృతిక, నృత్య, ఆటల పోటీలు నిర్వహించారు.సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎస్ఎంసీ సభ్యులు,ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఎస్ఎంసీ సబ్యులు, విద్యార్దులు శాలువాలతో సన్మానించారు.వక్తలు మాట్లాడుతూ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని విద్యార్దులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాక్షించారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్,వైస్‌చైర్మన్ రమాదేవి,వేల్పుల వెంకన్న,కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,ప్రదానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్,ఉపాధ్యాయులు వీరయ్య, మురళి, వెంకటరెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, విజయబాస్కర్ ,ప్రేమకుమారి, మంజుల, రాము,నాగరాజు,పీఈటీ వేదకుమారి,విద్యార్దులు పాల్గొన్నారు.

## శవాలపై పేలాలు ఏరుకుంటూ విమర్శలా

**సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:*




దేశంలో, రాష్ట్రంలో బీజేపీ హత్యా రాజకీయాలకు పాల్పడుతూ శవాలపై పేలాలు ఏరుకుంటూ తమ పార్టీపై బురద జల్లడం నీచమైన చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయం శ్రామిక భవన్‌లో పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. మతోన్మాధ రాజకీయాలను బీజేపీ పెంచి పోషిస్తుందన్నారు. తెల్దార్‌పల్లిలో జరిగిన తమ్మినేని కృష్ణయ్య హత్యను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందన్నారు. వ్యక్తిగత కారణం వల్లనే హత్య జరిగిందని, రాజకీయ హత్య కాదన్నారు. సీపీఎం పార్టీకి రాష్ట్ర కార్యదర్శికి ఎలాంటి సంబంధం లేదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు గురిగింజ సామెతగా వ్యవహరిస్తుందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్‌కు మద్దతు రాజకీయ విధానంలో భాగమే అన్నారు. హత్యా రాజకీయాల సంస్కృతి బీజేపీదే అన్నారు. సీపీఎం పార్టీ నాయకులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, కొడిశాల రాములు, బత్తుల వెంకటేశ్వర్లు, కొమురం కాంతారావు, దామల్ల లెనిన్‌బాబులు పాల్గొన్నారు.

# మూడు నెలల నుంచి మంచి నీళ్లు రావట్లేదు

**ఫోన్ చేస్తే అధికారులు లిఫ్టు చేయరు**

**మణుగూరు మండల పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:*



మా పంచాయతీలో మూడు నెలల నుంచి మంచి నీళ్ల రావట్లేదు.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఫోన్ చేస్తే అధికారులు లిఫ్టు చేయరు మా జనానికి నీళ్ల కావాలి లేకుంటే జనాన్ని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూర్చుంటాం అంటూ పలువురు ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీశారు. మూడు నెలల నుంచి మాకు నీళ్ల ఎందుకు రావట్లేదో.. ఫోన్ ఎందుకు ఎత్తడం లేదో.. సమాధానం చెప్పాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంబాలు ఒరిగిపోయాయి కరెంటు లేక నీళ్ల రావట్లేదు.. ఎన్ని సార్లు చెప్పిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఫోన్ చేస్తే ఎందుకు లిఫ్టు చేయడంలేదని విద్యుత్ శాఖ ఏఈని పలువురు సర్పంచులు నిలదీశారు. ఒరిగిన స్తంబాలు సరి చేయరు.. ట్రాన్స్‌ఫార్మర్‌లు మార్చరు.. మారుమూల గ్రామాల్లో విద్యుత్ సమస్య వస్తే పట్టించుకోరు.. ప్రజలు మాపై గోల చేస్తున్నారంటూ ఆవేధన వ్యక్తం చేశారు. మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కరించేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా మంచి నీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, ఎంపీడీవో కె.వీరబాబు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కెవి రావు, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శినిలో ఘనంగా గురుపూజోత్సవం





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠ్యాలను బోధించి తమ ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్లు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, యాదగిరి, రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల పట్ల వ్యవహరించాల్సిన తీరును వివరించారు. నేడు తల్లిదండ్రులు అతి ప్రేమానురాగాలు చూపిస్తూ విద్యార్థుల క్రమశిక్షణను సైతం కోల్పోయేలా చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రేమలో కాస్త మార్పులు రావాలని, పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓభల్లోజు వెంకన్న, సతీష్, కుంచాల శ్రీనివాసరావు, ఆవుల భాస్కరరావు, కె.కోటేశ్వరరావు, కంది గోపి, నాగరాజు, షాహిదా, ఓవిశ్రీ, ప్రియదర్శిని ప్రిన్సిపాల్ మహేందర్, మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## సుభాష్‌నగర్ ప్రాంతంలో అన్నదానం



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ పంచాయతీలోని మసీద్ లైన్లోని వినాయక పందిరి వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇ సీఐ బానోత్ రాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు సమ్మెట వెంకన్న, ఏటుకూరి కోటేశ్వరరావు, సరికొండ ప్రసాద్, చిలువేరు వీరభద్రం, కుంజ శ్రీను, ఊరుకొండ ధనుంజయ్, రెడ్డిబోయిన వంశీ, తాటి భద్రం, ఏటుకూరి కిశోర్, మహేష్‌లు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వినాయకునికి భక్తులు ప్రత్యేక పూజలు



కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పెద్దలచ్చతండా లో వినాయకచవితి ఉత్సవాల్లో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అజ్మీరా మహేందర్, అజ్మీర రవీందర్‌స్వామి, అజ్మీర కృష్ణస్వామి, అజ్మీరా మాన్‌సింగ్‌స్వామి, అజ్మీర తరుణ్‌స్వామి, అజ్మీర దేవిప్రసాద్‌స్వామి, అజ్మీర విష్ణుస్వామి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అధ్యక్షురాలు సుశీలబాయికి గ్రామస్తులు, భక్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యూత్ కమిటీ సభ్యులు, ఎల్‌హెచ్‌పిఎస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలం గోవింద్రాల కాంప్లెక్స్ పరిధిలో 9మంది ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, నోడల్ అధికారి శాంతి సుధ, వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఎం.నర్సింహారావు, మున్వర్, ఎం.రమేష్‌లు తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు.

## ప్రభాకర్‌రెడ్డికి ఘన సన్మానం



కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ఎంజెపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డిని గురుపూజోత్సవం సందర్భంగా లైన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ వారు విద్యార్థినీ, విద్యార్థులకు వినూత్నమైన బోధనాభ్యసన కృత్యాలు నిర్వహిస్తున్నందుకు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ రాఘవరెడ్డి, క్లబ్ ఛైర్మన్ మాధవరెడ్డి, సెక్రటరీ శ్రీకాంత్, క్లబ్ కార్యవర్గం అనితాదేవి, అజిత్‌కుమార్, చంద్రశేఖర్, బలరాంరెడ్డి, ప్రతిభా తదితరులు పాల్గొన్నారు. లభించింది.

## చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

ఇల్లెందు, ప్రభాతవార్త : పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయిన ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.ప్రసాద్, షేక్ యాకూబ్ షావలిలు అన్నారు. సోమవారం జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 18న ఇల్లెందులో జరిగే ఐఎఫ్‌టీయూ జిల్లా నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని గోడ పత్రికల్ని ఆవిష్కరించారు. కేంద్రంలో పోరాడి సాధించుకున్న చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్మికులకు ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేసిందని, ఉద్యమించిన కార్మిక వర్గంపై ఉక్కుపాదం మోపుతుందని విమర్శించారు. సమావేశంలో నాయకులు పాయం వెంకన్న, శేషయ్య, నాయిని కృష్ణ, వీరన్న, గురునాథం, కుమార్, వెంకటేశ్వర్లు, రఫి, రాజు, సోలార్, సంజీవ్, రమేష్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానాలు



ఇల్లెందు, ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన గణపతి పందిళ్లలో సోమ వారం అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. 3,4,8,12,20 వార్డుల్లో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు ఆయా మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాలను ప్రజలకు వడ్డించారు. కార్యక్రమాల్లో ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, కౌన్సిలర్లు వార రవి, సయ్యద్ ఆజాం, అంకెపాక నవీన్‌కుమార్, కుమ్మరి రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



గుండాల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాద్యాయుల దినోత్సవం సోమవారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ గురువులను గౌరవించడం మన అందరి ధర్మమని అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని ఉపాద్యాయులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ప్రతీ విద్యార్థి విద్యలో పోటీపడి ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాద్యాయినీ, ఉపాద్యాయులకు శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరం సీతారాములు, ఎంపిటిసి సంధాని, తసీల్దార్ నాగదివ్య, హెచ్ఎం కిషన్, మంజుల, వెంకటేశ్వర్లు ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ కళాశాలలో ఏఎంసీ ఛైర్మన్‌కు సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని సాహితీ కళాశాలలో సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పూర్వ అధ్యాపకుడు బానోత్ హరిసింగ్ నాయకులు సన్మానించారు. 36 గంటల నిరవధిక విద్యాబోధన చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హరిసింగ్ పేరు నమోదైంది. ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా పనిచేసి నేడు రాజకీయ రంగంలో రాణిస్తూ ప్రజాభిమానం పొందుతున్నారని కళాశాల యాజమాన్యం కొనియాడింది. పూర్వ అధ్యాపకుడు కావడంతో సన్మానించామన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎంసీ నాగిరెడ్డి ప్రిన్సిపాల్ జి.రాంబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిసింగ్‌నాయక్ విద్యార్థులకు కొద్దిసేపు విద్యాబోధన కూడా చేశారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా




ఇల్లెందు, ప్రభాతవార్త : జీవితబీమా సంస్థలో పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని, పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఏజెంట్లు సోమవారం ఇల్లెందులోని ఎల్ఐసీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. లీయాపి, జేఏసీ ఆల్ ఇండియా కమిటీల పిలుపులో భాగంగా ఎల్ఐసి ఏజెంట్లు దేశవ్యాప్తంగా ఈనెల ఒకటి నుంచి నిరసన కార్యక్రమాలు చేస్తుండగా, అందులో భాగంగా ఏజెంట్స్ రెస్ట్‌డే పాటించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఏజెంట్ల సమాఖ్య (లియాపి) ఇల్లెందు బ్రాంచి అధ్యక్షుడు ఇందుర్తి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలసీదారులు తీసుకున్న పాలసీలపై బోనస్ పెంచాలని, పాలసీదారులు తమ పాలసీలపై తీసుకున్న రుణంపై వడ్డీ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని, గ్రాట్యుటీ పెంచాలని, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, గ్రూప్ మెడిక్లైమ్ పెంచాలని, గ్రూప్ ఇన్స్యూరెన్స్ టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సీపీఎం మండల కార్యదర్శి ఎస్ఏ నబి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో లీయాపి ఇల్లెందు బ్రాంచి కార్యదర్శి కందగట్ల శ్రీనివాసరావు, కోశాధికారి కరెంట్ శ్రీనివాసు, ఏజెంట్లు గుడ్ల శ్రీనివాసరావు, మసూద్, ఏలియా, రమణ, మునిగంటి రమేష్, మంచాల రమేష్, గణేష్, నరసింహారావు, లింగంపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** దమ్మపేట మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మస్తాన్ అలీని వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, పశువైద్యులు డాక్టర్ రమేష్, ఎంఇఓ లక్ష్మి తదితురుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత వరుసగా 10వ సంవత్సరం సాదించిన నేపధ్యంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మితో పాటు ఉపాధ్యాయులను ఎస్ఎంసి చైర్మన డి జ్యోతి, సర్పంచ్ సుశీల, వై వంసతరావు, శేషుబాబు, ఆది నారాయణ, కె ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా మండలంలోని సరోజనాపురంలో ఉపాధ్యాయులు టి రామును, ఎం అచ్యుతరావులను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో సత్కరించారు. ఈ క్రమంలో పలువురు వక్తలు సమాజంలో గురువు పాత్ర, విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసే కృషిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితురాలికి సహాయం



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** చికెన్ తలసేమియాతో బాధపడుతున్న బాధితురాలికి కాంగ్రెస్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆర్ధిక సహాయం చేయడం జరిగింది. మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామానికి చెందిన మాలోత్ రమాదేవి చిన్నప్పటినుండి వ్యాధితో బాదపడుతూ ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో ఆర్ఎంపి వైద్యుడు లక్ష్మణ్నాయక్ వారి విషయాన్ని జేష్టకు తెలుపుగా ఆయన సోమవారం వారి ఇంటికి వెళ్ళి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి నాగేంద్రరావు, కాకర్ల సోమేశ్వరావు, ఆకిరిపల్లి రాంబాబు, మిండా నాగేశ్వరావు, సర్పంచ్ భూక్యా ప్రసాద్, ఉప సర్పంచ్ భీకు, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో ఆసరా పింఛను కార్డులు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



మండలంలోని పలు పంచాయతీల్లో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛను కార్డులను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సోమిని శివశంకర్ప్రసాద్ ఆద్వర్యంలో పంచాయతీ పరిధిలోని 19 మంది లబ్దిదారులకు పింఛను కార్డులను పంపిణీ చేశారు. అదే విధంగా ఉపాద్యాయ దినోత్సవం పురష్కరించుకొని స్థానిక పాఠశాలలో ఒక గంటపాటు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సర్పంచ్ ప్రసాద్ను గ్రామస్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాకూబ్అలీ, తోట వెంకటస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాలు... అన్నదానాలు!



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండలంలోని పలు గణేష్ మండపాల వద్ద సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మల్లాయిగూడెంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఊరేగింపు భక్తిప్రక్తులతో, విచిత్ర వేషధారణలతో కోలాహలంగా నిర్వహించారు. వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాత ఆంధ్రబ్యాంక్ వీధిలో గణేష్యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో భాగంగా స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కోనేటిబజార్, చిన్నంశెట్టి బజార్లలో ఏర్పాటు చేసిన గణనాధులను మేళతాళాలతో ఊరేగింపు జరిపి నిమజ్జనం చేశారు.

## గురువులతోనే విద్యార్థులకు భవిష్యత్తు

**దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్5 ప్రభాతవార్త :**



గురువుల విద్యాభోధన ద్వారానే విద్యార్దులకు మంచి భవితవ్యం ఉంటుందని, సద్దురువు వలన మంచి విద్యార్దులను ప్రపంచానికి పరిచయం చేయడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనదని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆర్లపెంటలో గురుపూ జోత్సవంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు మేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామస్థులు, ప్రజా ప్రతినిదులు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, పంచాయితీ కార్యదర్శి, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులాలలో స్వచ్ఛభారత్

**దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్5 ప్రభాతవార్త :**



అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 5నుండి 11 వతేదీ వరకు " స్వచ్ఛ గురుకుల్ ' ' చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో సోమవారం స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభించారు. 7రోజుల పాటు వివిద అంశాలపై పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఉత్తర్వులు అందినట్లు ప్రన్సిపాల్ శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి.యస్.కమలాకర్, ఉపాధ్యాయులు నెహ్రు,విష్ణు వర్ధన్, సత్యనారాయణ,తదితరులు ఉన్నారు. ,

## ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ కి సత్కారం

**దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్5 ప్రభాతవార్త :**



గురుపూ జోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ భాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు ఘనంగా సత్కరించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్దులచే పాటలు, నృత్య పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఉపాధ్యాయ దినోత్సవం కావడంతో ఉపాధ్యాయులు కూడా ఒక్క నిమిషం తన ఉద్యోగ స్థాయిని ప్రక్కనబెట్టి విద్యార్దులతో కలిసి స్టెప్పులు కలిపారు. ఆధ్యాంతం ఆహ్లాద వాతావరణంలో విద్యార్దులతో మమేకమై ఆటలు, పాటలు, డ్యాన్స్ లలో భాగస్వామ్యం అయ్యారు. ఈ వాతావరణం పండుగను తలపించే విదంగా ఉండటంతో స్థానిక గ్రామస్థులు ఆనందంతో వీక్షించారు. విద్యార్దుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఎంతో సంతోషంగా ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం కాలాన్ని అనుభవిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు ,విద్యార్దుల తల్లిదండ్రులు ఉన్నారు.




## 5వ రోజుకు చేరిన పంచాయతీ వర్కర్ల సమ్మె



**దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** పలు సమస్యల సాధనకై ఎఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన రిలే దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. దమ్మపేటలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో సోమవారం మండలంలోని పార్కెలగండి గ్రామ పంచాయతీ వర్కర్ స రాములు, బాబు, లక్ష్మడు, శంకర్, జగన్నాధం, రామ్మూర్తి, తులసి, నాగేశ్వరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రభుత్వం గురించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులకు న్యాయం జరిగే వరకూ వారికోసం పోరాటం నిర్వహిస్తామని, వారికి అండగా నిలబడతామని అన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం ప్రకటించిన సెలవులను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

## ప్రహరీ ఏర్పాటుచేయాలని వినతి



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిరుమలకుంట అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కోరుతూ పంచాయతీ పాలకవర్గానికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. సోమవారం తిరుమలకుంట పంచాయతీ సర్పంచ్ సున్నం సరస్వతి అధ్య క్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని పలు సమస్యలపై ప్రస్తావించారు. కాగా అంగన్వాడీ 2 కేంద్రానికి ప్రహరీ గోడ లేక పోవడంతో పిల్లలకు ఇబ్బందిగా ఉందని, తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఒకవైపు చెరువు, మరోవైపు రోడ్డు ఉన్న నేపధ్యంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రహరీ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సర్పంచ్ త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ జుజ్జూరి రాంబాబు, కార్యదర్శి అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరావు, బొల్లుకొండ చెన్నారావు, సున్నం రామలక్ష్మయ్య, ఎంపిటిసి నాగలక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శివాలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గల శివాలయంలో, కోనేటి బజార్లోని శివాలయంలో, శిరిడిసాయిబాబ దేవాలయంలో గల శివాలయంతో పాటు విఘ్నేశ్వ రాలయం, ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు చేశారు. స్థానిక కోనేటిబజార్లో గల శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు.

# పలు పనుల నిర్వహణకు పంచాయతీల తీర్మానాలు

**-సమాచారం వివరాలు తెలపలేదని ఒక తీర్మానానికి నిరాకరణ**
**-రూ. 24లక్షల రహదారులకు పనులకు తీర్మానం**

*కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

సింగరేణి పంచాయతీలో వివిధ వార్డులకు పలు పనులకు సోమవారం పాలకవర్గం తీర్మానాలను ఆమోదించింది. సర్పంచ్ ఆదెర్ల స్రవంతి అధ్యక్షతన జరిగిన సమావేశం ప్రారంభానికి ముందు వార్డు సభ్యులకు సర్పంచ్‌లకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. పలువురు వార్డు సభ్యులు ఆలస్యంగా సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి నర్మద పంచాయతీ ఆదాయ వివరాలను తెలుపుతూ వివిధ పనులకు రూ. 10లక్షల మేర అకౌంట్‌లో ఉన్నట్లు తెలిపారు. సర్పంచ్ జోక్యం చేసుకుని గత 6నెలల క్రితం



పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈ క్రమంలో పలువురు వార్డు సభ్యులు తమ వార్డులలో రూ. 2లక్షల పనులకు తీర్మానం చేయాలని పట్టుబట్టారు. గతంలో చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్న క్రమంలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేసారు ప్రాధాన్యత క్రమంలో చేసిన తీర్మానాలకు అనుగుణంగా పనులు చేయాల్సి ఉంటుందన్నారు పంచాయతీ కార్యదర్శి మరో తీర్మానం చెప్తూ ఎంపిడివో కార్యాలయం మరమ్మత్తులకు సంబందించి ఇటీవల చేసిన పనులకు తీర్మానాలు ఆమోదించాలని తెలపగా సర్పంచ్, వార్డు సభ్యులు జోక్యం చేసుకుని ఎంపిడివో కార్యాలయంలో చేస్తున్న మరమ్మత్తుల పనుల విషయమై ఎలాంటి సమాచారం ఇవ్వలేదని 70 శాతంకు పైగా పనులు పూర్తయిన తరువాత పంచాయతీ తీర్మానం చేయాలనడం సరికాదని ఆ తీర్మానాన్ని ఆమోదించకుండా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్‌లకు రూ. 24లక్షల సిసి రహదారి ఏర్పాట్లకు పాలక వర్గం ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో , ఉపసర్పంచ్ మానికొండ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు ఎస్‌కె గౌసుద్దీన్, బట్టు సుజాత, ఎస్‌కె నస్రీన్, తొగర రమేష్, ఆరెళ్ల రోహిత, పాలిక రమేష్, గంగరబోయిన సత్యం పాల్గొన్నారు

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-డోలమైట్ గేటు ముందు కార్మికుల ధర్నా**

*కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని, సకాలంలో వేతనాలు ఇవ్వాలని సోమవారం మాదారం డోలమైట్ మైన్ ముందు కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. దీంతో గంటకు పైగా మైన్ ముందు జనరల్ షిఫ్టుకు వెళ్లే ఉద్యోగుల విధులకు అంతరాయం కలిగింది. కాంట్రాక్టు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సిఐటియు నాయకులు గుంపెనపల్లి నరసింహారావు మాట్లాడుతూ నెలవారీగా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా



ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మైన్స్‌లో వివిధ రకాల పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తారని అయితే గతంలో పనిచేస్తున్న కార్మికులను ఆ పనులలోనే కొనసాగనివ్వాలని అన్నారు. వేతనాలు ఇవ్వడం లేదని, ఓ డ్రైవర్ అడిగితే అతన్ని తొలగించాలని చూడడం ఎంతవరకు సమంజసమన్నారు కాంట్రాక్టు పనులకు సంబందించి ఫైనల్ బిల్స్ పేమెంటు చేయడం లేదని అడిగినందుకు పనిలో నుండి తొలగిస్తామని బెదిరించినట్లు ఆరోపించారు. కాంట్రాక్టర్లు మారినా వర్కర్లను మార్చవద్దని కోరారు. కంపెనీ ఉద్యోగులు బినామీ పేర్లతో ఎలాంటి వ్యాపార లావాదేవిలు జరపరాదని తెలిపారు న్యాయపరమైన కాంట్రాక్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం స్పందించి పరిష్కరించాలన్నారు మైన్స్ యాజమాన్యానికి కాంట్రాక్టుకారి ్మకులు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ, వి శ్యామ్‌లాల్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కరువైన ఆరోగ్య ఉపకేంద్రం

*కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే క్రమంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు మౌలిక వసతులు లేకపోవడంతోపాటు డాక్టర్ల నియామకం జరగకపోవడం అలంకార ప్రాయాలుగా పిహెచ్‌సిలు దర్శనమిస్తున్నాయి. సింగరేణి మండలం సూర్యాతండా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలిస్తే అర్థమౌతుంది. రెండేళ్ల క్రితం లక్షలాది రూపాయల వ్యయంతో ఉపకేంద్రాన్ని ఏర్పాటుచేసారు గానీ, కాంపౌండ్ వాల్ నిర్మించలేదు. దీంతో పరిసరాలలో ఉన్న చేలు,





వరిపొలాలు నుండి దోమలు బెడద తీవ్రంగా ఉంది. కా ంపౌండ్ వాల్ లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయ ఆకతాయిలు విద్యుత్ బల్బులు తీసుకెళ్లటం, పరిసరాలను అపరిశుభ్రంగా మార్చటం వంటివి చేస్తున్నారు. పిహెచ్‌సికి డాక్టర్ నియామకం జరగకపోవడంతో ఎఎన్‌ఎంలే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సమీపగ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యసేవలు అందించే క్రమంలో ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాలు సరైన నియంత్రణ లేకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా వైద్య శాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంకు డాక్టర్‌ను నియమించటంతోపాటు కాంపౌండ్ వాల్ ఇతర వసతులకు నిధులు మంజూరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మిర్చి సాగుపై రైతుల ఆసక్తి

**-గతేదాడి కంటే పెరిగిన సాగు విస్తీర్ణం**
**-మిర్చి నారుకు నర్సరీలే ఆధారం**
**-రైతులను మోసగిస్తున్న నర్సరీ యజమానులు**

*కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రబాతవార్త*

మిర్చి పంటకు దర ఉండటంతో మండలంలోని రైతులు మిర్చి సాగుపై ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఆసక్తి కనబరుస్తున్నారు. గత ఏడాది కంటే ఈ సీజన్‌లో 3 రెట్లకు పైగా భూములలో మిర్చి తోటలు సాగుచేస్తున్నారు. ఇటీవల కాలంలో మిర్చి ధర పెరుగుతుండటంతోపాటు ఇతర పంటలకు ధరలు తగ్గటం మిర్చిసాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. మిర్చిసాగు చేస్తున్న క్రమంలో వర్షాలు తగ్గడంతో రైతులు నీరుపోస్తూ మొక్కలు నాటుతున్నారు ఏ రోజుకారోజు ఆకాశం మేఘావృతం అవుతుండటంతో వర్షపు జల్లుల కోసం ఎదురుచూస్తున్నారు ఇకపోతే రైతులు పూర్తిగా నర్సరీ నారుపైనే ఆధారపడి తోటలు వేస్తున్నారు. మిర్చినారుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో నర్సరీ యాజమాన్యాలు వాటి ధరలను కూడా పెంచారు గతంలో ఒక మొక్క 90 పైసలు చెల్లించిన వారు నేడు రూ. 1.40పైసలకు కూడా విక్రయిస్తున్నారు. అయితే నారు కొనుగోళ్లు చేసిన రైతులను కూడా నర్సరీల నిర్వాహకులు మోసం చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మాదారంకు చెందిన బాగం వెంకట అప్పారావు అనే రైతు ఇటీవల నర్సరీ ద్వారా మిర్చి నారు కొనుగోలు చేయగా 4వేల మొక్కలు తక్కువ వచ్చినట్లుగా చెప్పారు. మిర్చి సాగుకు పెట్టుబడులు అధికమైన రైతులు మాత్రం మంచి లాభాలు వస్తాయనే ఆశతోనే తోటలు సాగుచేస్తున్నారు ఈ వ్యవసాయ



సీజన్‌లో సింగరేణి మండలంలో సుమారు 14వేల ఎకరాలకు పైగా మిర్చి తోటలు సాగుచేయనున్నారు. గత ఏడాది మిర్చి కాపు దశలో ఉన్న తరుణంలో నల్లి తెగులు రావటంతో అనేక మంది రైతులు భారీగా నష్టాలు చవిచూసారు అయినా జరిగిన నష్టం ఈ సీజన్‌లో సరిదిద్దే అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అదేవిధంగా అనేక గ్రామాలలో మాగాణి పంటగా వరి సాగు తగ్గుతుండటంతో మిర్చి పంటపైనే రైతులు దృష్టి సారించారు.




## రాగూర్‌లో ఘనంగా సర్వేపల్లి జయంతి



*వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

స్థానిక రాగూర్ విద్యాసంస్థలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, సంయోగిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాగూర్ విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులకు డిబేట్, వ్యాసరచన, పాటల పోటీతలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణారావు, లింగారావు, మజీద్, నాగలక్ష్మి, వేణు, ప్రధానోపాధ్యాయులుగా అనూష, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

*వైరారూరల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు నందు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేస్తున్న మలిశెట్టి హేమమాలిని కూతురు రజిత గరికపాడఉ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు రూ. 20వేలు విలువ చేసే నోట్‌బుక్స్, పెన్ను, పెన్సిల్, ఎరైజర్, షార్పనర్, స్కేల్ ఒక ఫైల్‌తో కలిపి బహూకరించారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని పైకి రావాలని కొనియాడారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

*వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 4వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఎంపిపి పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మున్సిపాల్ చైర్మన్ జైపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు సూర్యప్రకాశరావు, నరసరావు, శ్రీనివాసరెడ్డి, రమేష్, మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో ఆసరా పెన్షన్‌లు పంపిణీ

*వైరారూరల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

స్నానాల లక్ష్మీపురంలో ఆసరా పెన్షన్‌లను జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, సర్పంచ్ అమ్మిక రామారావులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, కార్యదర్శి భారతి, పాలకవర్గ సభ్యులు కొనకాల వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, గ్రామ పెద్దలు మోగునూరి సత్యనారాయణ, అడుసుమల్లి నాగేశ్వరరావు, షేక్ ఖాజామియా, బొల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో టీచర్స్‌కు సన్మానం

*వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గండగలపాడుకు చెందిన చిత్తారు రవి వీల్‌చైర్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.10వేలు మైక్‌సెట్ వితరణ చేశారు. ట స్కూల్‌లో ఉన్న 20 మంది టీచర్స్‌ని ఘనంగా సన్మానించారు. మానసిక వికలాంగుల పిల్లలకు రూ. 2500లు ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఒక వ్యక్తి సమాజ, జాతి నడకకు, నడతకు, పురోగతికి, శ్రేయస్సుకు గురువు మార్గదర్శనం తప్పనిసరి అని అన్నారు. వ్యక్తి వికాసానికైనా, దేశ వికాసానికైనా ఉత్తమ గురువు ప్రోత్సాహం, అనుగ్రహం, ఆశీర్వాదం అనివార్యం అని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

## ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:
భారత రెండవ రాష్ట్ర పతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సత్తుపల్లి మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య భారత మాజీ రాష్ట్ర పతి కీ॥ శే॥ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉ పాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సత్తుపల్లి పాత సెంటర్ లోగల సీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయు రాలు టి. జయశ్రీ, వేంసూరు జెడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయులు ఎం. సత్యనారాయణ, వేంసూరు సీపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు కె. వెంకటేష్, గాంధీనగర్‌పాఠశాల ఉపాధ్యాయులు



ఎం. సత్యనారాయణరెడ్డి, కొమ్మేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహారావు, గుడిపాడు పాఠశాల ఉపాధ్యాయురాలు శాంత కుమారిలను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారిని సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. అనంతరం ఇంటర్మీడియట్, పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన కుసుమ శ్రీ ఇంటర్‌లో ఎంపీసీలో స్టేట్ ర్యాంకు సాధించినందుకు రూ. 20 వేలు నగదును అందించి సన్మానించారు. నియోజకవర్గ పరిధిలోని ఇంటర్, పదోతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొరికీ రూ. 20 వేలు చొప్పున రూ. 1 లక్ష నగదు బహుమతిని అందించి విద్యార్థులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రోత్సహిస్తూ అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థిని తీర్చి దిద్దడంలో గురువుల పాత్ర అమూల్యమైందని, చిన్న నాటి గురువులతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంఈఓ రాములు, జెడ్పిటీసీ కె. రామారావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, మల్లూరు పద్మావతి, అద్దంకి అనీల్, రఘు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు వల్లభనేని పవణ్, పలువురు కౌన్సిలర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి వినూత్న శ్రీకారం

సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:
రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ' ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం ' అనే ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఎండిగా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సంస్థ అభివృద్ధి కోసం అనేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టి సంస్థ మనుగడ కోసం కృషి చేస్తున్నారని, గతంలో కంటే భిన్నంగా ఆలోచించి సిబ్బంది తరచుకుగా రకరకాల పేర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ లాభాల పాట పట్టించేందుకు కృషి చేస్తున్నారని డీఎం రాజ్యలక్ష్మి గుర్తు చేశారు.



నేటి నుంచి నెల రోజులపాటు ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం అనే ప్రోగ్రాం అను ప్రారంభించి ప్రతి రోజు 30 మంది సిబ్బంది చొప్పున డిపోలో ఉన్న అందరికీ తర్ఫీదు పొందిన శిక్షకులతో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో ప్రయాణికులతో మర్యాధపూర్వకంగా ఎలా మెలగాలి, ప్రజా రవాణా వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత, చేసే పనిలో నిబద్ధత, ఒత్తిడిని ఎలా జయించాలి, సంస్థ నాధి అని ఎలా భావించాలి అనే పలు విషయాలపై శిక్షణ ఏర్పాటు చేసినట్లు డిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మనేజర్ పి. విజయశ్రీ, ఆఫీస్ సూపిరింటెం డెంట్ జయరాజు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ వెంకట నారాయణ, నవభారత్ విద్యా సంస్థల చైర్మన్ జి. నర్సింహారెడ్డి, విక్టరీ కోచింగ్ సెంటర్ అధినేత కరుణాకర్, మాజీ ఆర్టీసీ ఉద్యోగి చారి, సూపర్ వైజర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్‌కు భీష్మాచార్య అవార్డు

సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:
బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారికి అత్యున్నతమైన భీస్మాచార్య అవార్డు దక్కడంతో కళాశాలకు మరో సారి దేశ స్థాయిలోగుర్తింపు తీసుకొచ్చినట్లయింది. 2021 -2022 విద్యా సంవత్సరానికి “జాతీయ స్థాయి భీస్మాచార్య ” అవార్డు ఈమెకు దక్కింది. విశాఖపట్నం వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆదివారం ప్రిన్సిపల్ ఊటుకూరి శేషారత్న కుమారిని భారత సాంకేతిక విద్యా మండలి తరపున చీఫ్ కో ఆర్డినేటర్ బుద్దా చంద్ర శేఖర్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పీవీజీడి ప్రసాద్‌రెడ్డిలు సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. అవార్డు గ్రహీత



ప్రిన్సిపల్ శేషారత్న కుమారి మాట్లాడుతూ భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఆచార్యులు కృషి చేయాలని, నూతన విధ్యా విధానాన్ని 2022లో అమలు చేయ డంలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు ముంద జలో ఉన్నాయని, విద్యా వ్యవస్థలకు అధ్యాప కులే మూల స్తంభాలుగా నిలుస్తారని ఆమె అన్నారు. విద్యార్థులతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన అతి కొద్ది 19 మంది ఆచార్యులను మా త్రమే పైన తెలిపిన ప్రముఖుల చేతుల మీదుగా సత్కారాలతో పాటు జ్ఞాపికలను అందుకోవడం జరిగిందని అన్నారు. భీస్మాచార్య అవార్డు అందు కున్న శేషారత్నకుమారిని ప్రముఖ పారిశ్రా మిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథి రెడ్డి, ఇపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ బండి అన్విదలు అభినందనలు తెలిపారు. " శేషారత్న కుమారిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. సీహెచ్ . విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగాధిపతులు, పేకల్టీమెంబర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ప్రిన్సిపల్ శేషారత్న కుమారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నేడు కుర్నవల్లి, మిట్టపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు

తల్లాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త
కుర్నవల్లి ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా కుర్నవల్లి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ పరిదిలో ఉన్న కుర్నవల్లి, ముద్దనూరు, రంగాపురం, కలకొడిమ, బసవాపురం, కేశవాపురం, పుణ్యపురం, రామానుజవరం, పినపాక, లక్ష్మీపురం, మిట ్టపల్లి, నూతన్‌కల్, వెంగన్నపేట, మల్సూరు తండా, రంగం బంజర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కుర్నవల్లి సెక్షన్ అసిస్టెంటు ఇంజనీర్ పి సుందర్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మత్తులు చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి టిఎస్ఎన్‌పిడిసిఎల్‌కు శాఖకు సహకరించాలని కోరారు.




## ఎంఈఓను కలిసిన యూటిఎఫ్ నాయకులు



కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త
కల్లూరు మండలం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. దామోదర ప్రసాద్‌ని టీఎస్ యూటిఎఫ్ కల్లూరు మండల కమిటీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓను కలిసిన వారిలో జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎస్. సతీష్, యూటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు విజయకుమార్, ఉపాధ్యక్షులు అమర్‌నాథ్, కోశాధికారి శ్రీనివాస్, కార్యదర్శులు సుధీర్‌కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఉపాధ్యాయ సంఘాలు ఎన్. దామోదర్‌ప్రసాద్‌ను శాలువాలతో సత్కరించి, బోకేలతో ఘన స్వాగతం పలికారు.

## ఎన్టీఆర్ నగర్ హైస్కూల్‌కు ఫర్నీచర్ వితరణ

సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ పాఠశాలకు ఎన్ఓహెచ్‌సీఎల్ ల్యాబ్ హైదరాబాదు వారి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల విలువగల డ్యుయల్ డెస్క్‌లు, టేబుల్స్, కుర్చీలు తదితర ఫర్నీచర్‌ను శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు వీర్ల సరోజినికి సోమవారం అందజేశారు. సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విద్యారంగ అభివృద్ధికి స్వచ్ఛంధ మరియు సహకార సంస్థలవారి చేయూత ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్ఓహెచ్‌సీఎల్ ల్యాబ్ హైదరాబాదు వారికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ సుజాత, విద్యా కమిటీ చైర్ పర్సన్ షేక్. జానాబీ, కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషా, మదీనా పాషా, జిన్నీ, నడ్డి ఆనందరావు, మల్లూరు రాజు, చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, సర్దార్ , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో సండ్ర, లింగాల విస్తృత పర్యటన

కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త



మండలంలో పలు కుటుంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌లు సోమ వారం పరామర్శిం చారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి ఉబ్బన వెంకటరత్నం సతీమణి ఉబ్బన యేసమ్మ దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కీశే. కొమ్మినేని రామకృష్ణ ఇటీవల ఆకస్మిక మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, రై.స.స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, నాయకులు పోట్రు ప్రవీణ్, ఎస్ఐ కె. వెంకటేష్, ఎఎంసి చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జట్పి కోఆప్షన్ ఎండి. ఇస్మాయిల్, ఉబ్బన ప్రభాకరరావు, కొమ్మినేని నరసింహారావు, సిహెచ్. కిరణ్, కొంగల లేహాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సహాయం

*కూసుమంచి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని నేలపట్ల గ్రామంలో ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మన భూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఛైర్మన్, కవి, రచయిత ఉబ్బెపల్లి అశోక్ స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొని స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, పేద విద్యార్థులకు మునుముందు అనేక కార్యక్రమాలు చేస్తామని, మండలంలో పలు పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఎంచుకున్న రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డి.జగన్, ప్రవీణ్, వినోద్, వాసవిక్లబ్, సభ్యులు, అర్వపల్లి సత్యనారాయణ, కోటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీజేలకు అనుమతి లేదు నిబంధనలు పాటించాలి



*కూసుమంచి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, గణేష్ ఉత్సవ కమిటీలతో సోమవారం స్థానిక రైతు వేదికలో మండల అధికారులు, పోలీస్ శాఖ సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూసుమంచి సిఐ సతీష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో డీజేకి అనుమతి లేదని, ఎవరైనా కాదని డీజే పెట్టి ఊరేగింపుగా తీసుకువెళ్తే డీజే సీజ్ చేయడమే కాకుండా కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జన సమయంలో ఊరేగింపుగా తీసుకువెళ్లే ట్రాక్టర్‌కు రెండు స్పీకర్ల వరకు అనుమతి ఉందన్నారు. అలాగే ట్రాక్టర్ తోలే డ్రైవర్లకు డ్రంకెన్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు. కావున ప్రతి ఉత్సవ కమిటీ బాధ్యులు నిబందనలు పాటించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ చెన్న మోహన్, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ఎంపిఓ రామచందర్‌రావు, కూసుమంచి ఎస్.ఐ. సందీప్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లు పంపిణీ



*వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:*

దళితబంధు యూనిట్లను సోమవారం శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధు 100 మంది లబ్దిదారులకు మంజూరైన వారి యొక్క యూనిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:** వైరా సిపిఎస్ గుట్టబడి నందు సోమవారం గురు పూజోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు పూలదండలతో శాలువాలతో స్వీట్లతో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను అంగరంగ వైభవంగా సన్మానాలు చేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, పిల్లలను గురుపూజోత్సవ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో కొలువై ఉన్న సరస్వతి అమ్మవారికి ఎంఈవో చేత పుష్పాలంకరణ చేయించడం జరిగింది.

## విజయవంతంగా స్వచ్ఛ గురుకుల్-2022



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల నందు సోమవారం స్వచ్ఛ గురుకుల్-2022 కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వారం రోజుల పాటు చేపట్టనున్న వివిద కార్యక్రమాలలో తొలిరోజైన సోమవారం పాఠశాల ఆవరణ నందు గల వ్యర్ధ పదార్ధాలను తొలగించి సేకరించి వాటిని తిరిగి ఉపయోగించే కార్యక్రమాన్నిచేపట్టారు. పాఠశాల, కళాశాల ఆవరణలో పేరుకు పోయి ఉన్న వివిద వ్యర్ధ పదార్ధాలను వారు సేకరించి శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఈవూరి ప్రమీల, అధ్యాపకులు, ఉపాధ్యాయులు త్రివేణి, విజయదురక్గ, ప్రభాకర్, సిబ్బంది, విద్యార్ధినులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా జయరాం

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సింగారపు జయరాం ఎంపికైయ్యారు. ముజాహిద్ పురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న జయరాంను టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా అద్యక్షులు చంద్రకంటి శశిదర్ సోమవారం జయరాంను శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్దాయిలో ఆంగ్ల మాద్యమంలో బోధన చేస్తూ క్రమ శిక్షణతో పాఠశాలను నడిపిస్తున్న జయరాం మాస్టర్ కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి యాకయ్య, నాగరాజు, కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక సాగుపై రైతులకు శిక్షణ



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*

రైతులు వ్యవసాయంలో నూతన సాంకేతిక విధానాలు అవలంబించినట్లయితే ఖర్చు తగ్గించుకోవడమే కాకుండా అధిక దిగుబడులు సాధించి లాభాలు గడిస్తారని మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి పేర్కొన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో రైతు ఉన్నం రామయ్య మిరప తోటలో ఫాస్ఫరస్ సాలిబులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బి) చల్లే విధానాన్ని రైతులకు ప్రదర్శన క్షేత్రం ద్వారా వివరించారు. పీఎస్‌బి వాడకం ద్వారా భూమిలో గడ్డకట్టి చలన రహిత స్దితిలో ఉన్న భాస్వరం నిలువలను కరిగించి మొక్కకు అందుబాటులోకి తీసుకుని వస్తుందన్నారు. ఈపీఎస్‌బిని అన్ని రకాల పంటలకు వాడుకోవచ్చుని, ఒక్క ఎకరంలో 2కేజీల పీఎస్‌బి ఒక డీఏపికట్టతో సమానమని తెలిపారు. పీఎస్‌బి దర మార్కెట్‌లో కేజీ వంద మాత్రమేనని దీన్ని విత్తన శుద్ధి, నారువేర్లు ముంచడం, పశువుల ఎరువులో కలిపి వెదజల్లవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఆసియా, ప్రసన్న, లక్ష్మీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని

**వైరా, సెప్టెంబర్05, ప్రభాతవార్త:** వైరా పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీకి వినాయకుని విగ్రహాన్ని మల్లు సూర్య విక్రమాదిత్య అందజేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మధిర శాసనసభ్యులు మల్లు భట్టీవిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని సోమవారం మధ్యాహ్నాం గణేష్ మండపానికి విచ్చేసి గణేష్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటనర్సి రెడినడ, దర్జీ చెన్నారావు, పల్లపు కొండలరావు, పమ్మి అశోక్, నాగిరెడ్డి, బండారు నాగరాజు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భాను, ప్రమోద్ పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయం




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

సమాజానికి ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శనీయమని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు.

సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజం నిర్మాణానికి ఉపాధ్యాయులు, విద్యార్దులు కల్సి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎస్ఎం రఫీ, అధ్యాపకులు సిహెచ్.శ్రీనివాస్, వివి.జానకిరామారావు, కోటమ్మ, అనిత, కవిత, మాధవి, శ్రీనివాస్, వెంకటరాజం, వాణి, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన తహసీల్దార్



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

వినాయక నవరాత్రి ఉత్సవాలలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గల గణపతి మండపంలో తహసీల్దార్ దార ప్రసాదు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వినాయక ఉత్సవ నిర్వాహణ కమిటి సభ్యులు కే.పురుషోత్తం, జి.శ్రీరామమూర్తి, గోళ్ళ శ్రీనివాసరావు, శ్రీకాంత్, ఏవి తిరుపతి, జే.మధు, వి.గోపి, కే.శ్రీను, ఉదయ్, వెంకట్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎంఇవోలకు ఉపాధ్యాయులు సన్మానం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

గురుపూజోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు బదిలీ పై వెళ్తున్న ఎంఇవో బివి రామాచారీకి, ఎంఇవోగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన బి.రాములుకు వివిద ఉపాధ్యాయ సంఘాల భాద్యులు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జా రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, టి.రత్నకుమార్, పి.జగన్నాధం, టి.వెంగళరావు, లక్ష్మణరావు, టి.గురవయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఇవోగా బి.రాములు బాధ్యతలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎంఇవోగా బి.రాములు సోమవారం ఇక్కడి మానవ వనరుల కేంద్రం నందు పదవీ భాద్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంఇవోగా పని చేస్తున్న బివి రామాచారీ తిరుమలాయపాలెం బదిలీ అయి వెళ్ళారు. సత్తుపల్లి ఎంఇవోగా పని చేస్తున్న బి.రాములు బదిలీ పై ఇక్కడికి వచ్చారు.

# అరణ్యరోదనగా మారిన అడవి బిడ్డల వెతలు

**-ఈసారైనా గిరిజన కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరి అయ్యేనా..?**

**-పాలకులు మారుతున్నా.. పరిష్కారానికి నోచుకోని సమస్యలు**





*కారేపల్లి, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా రూ. 3లక్షల వ్యయంతో సొంత ఇంటి స్థలాల్లోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ. 3లక్షలు మంజూరి చేస్తారనే ప్రచారం విస్తృతంగా కొనసాగు తుండటంతో ఈ సారైనా ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ం డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరి అవుతాయని ఆశగా చూసు_న్నారు. ఈ ప్రాంతాలలో డబుల్ ఇళ్ల నిర్మాణం ప్రధాన సమస్యగా మారింది. మండల పరిధిలోని గుట్టకింద గుంపులో 50 గిరిజన కుటుంబాలు ప్రస్తుతం నివసిస్తున్న ఇళ్లు శిథిలావస్థకు చేరుకుని ఎండకు ఎండుతూ, వర్షాలకు తడుస్తూ జీవిస్తున్నారు. అదేవిధంగా ఇటీవల రేలకాయలపల్లి గ్రామంలో ఏకలవ్య పాఠశాల శంకుస్థాపనకు హాజరైన మంత్రులకు రంగురాళ్లబోడు బాధితులు తమ గోడు విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనంగానీ, హామి గానీ ఇవ్వకపోవడంతో నిరాశతో బాధితులు వెనుదిరిగారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఎన్నో సంవత్సరాలుగా ఏజెనీ ్స మారుమూల ప్రాంతంలో పూరిగుడెసలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న గిరిజన కుటుంబాలు సంవత్సరాల తరబడి ఎండకు ఎండి వర్షాలకు తడిసి పక్కా ఇల్లు నిర్మించుకోవాలంటే అనుమతులు లేకపోవడంతో రేకులు ఏర్పాటుచేసుకుని జీవనం కొనసాగిస్తున్నా అధికారులెవ్వరూ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. సింగరేణి మండలంలో చిట్టచివరి గ్రామంగా గేటురేలకాయలపల్లి పంచాయతీ రంగురాళ్లబోడు గ్రామం దుస్తితి. ఉమ్మడి రేలకాయలపల్లి పంచాయతీలో గల ఈ గ్రామం నేడు గేటురేలకాలయపల్లి పంచాయతీ పరిధిలోనికి వచి ్చంది. 55 గిరిజన కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. ఒకపుడు ఈ గ్రామానికి వెళ్లాలంటే రహదారి సౌకర్యంలేక రెండు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఎట్టకేలకు ఇటీవలే రహదారి మార్గానికి ఎన్నో కష్టనష్టాలు ఒనర్చి బిటి రహదారి ఏర్పాటుచేసారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయని చందంగా గిరిజనులకు ఇళ్లు మంజూరి అయినా అటవీ అధికారులు మాత్రం అనుమతులు ఇవ్వకపోవడం ఆ కుటుంబాలకు శాపంగా మారింది. ఇటీవల ఈ గ్రామానికి విచ్చేసిన ఎంపిడివో చంద్రశేఖర్‌కు గ్రామస్తులు తమకు డబుల్ బెడ్ ఇళ్లు కావాలని మొరపెట్టుకున్నారు ఈ విషయాన్ని అధికారులకు తెలుపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వారు పోడుసాగు చేసుకుని ఆర్ఓఆర్ పటా ్టల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని గిరిజన కుటుంబాలు తమ గోడును విన్నవించుకుంటున్నారు. ఈ గ్రామానికి సంబందించి వైద్య సౌకర్యం ఏర్పాటుచేయాలని ఎంపిడివోను కోరగా సబ్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. కనీసం గిరిజన కుటుంబాలు నివాసయోగ్యానికి అనుగుణంగా జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలి ్సన అవసరం ఎంతైనా ఉంది.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా

## మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:*



మణుగూరు మండలంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించి కుటుంబ సభ్యులను కోల్పోయిన, ప్రమాదంలో గాయపడిన పలు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత మణుగూరు మండలం సుందరయ్యనగర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన సామా సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆదర్శ నగర్‌లో ఇటీవల మృతిచెందిన మల్లెమొగ్గల అనసూర్యమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సమతి సింగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పిల్లల మర్రి బ్రహ్మాజీరావు కుటుంబ సభ్యులను, మణుగూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన నున్నా సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు గ్రామంలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కూచిపూడి బాబును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని తోగ్గూడెం గ్రామంలో పలు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడవద్దు అండగా ఉంటానని ఆయా కుటుంబాల వారికి పొంగులేటి ధైర్యం చెప్పారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టక్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

## కలెక్టర్ వి.పి.గౌతమ్

*ఖమ్మం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం టేకులపల్లిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల వద్ద స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం కావున అందరం జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గురుకులాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ కమిటీల సభ్యులు అంతా కలిసికట్టుగా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భోజనం చేసే ముందు, చేసిన తర్వాత చేతులను శుభ్రపరచుకోవాలని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా గురుకులాల్లో వంట పనిచేసే సిబ్బంది 1500 మందికి ముందస్తుగా టైఫాయిడ్ టెస్టులు చేయించినట్లు ఆయన తెలిపారు. డైనింగ్‌హాల్, కిచెన్, స్టోర్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇందుకై ఫుడ్‌కమిటీ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కూరగాయలు, పండ్లు తాజాగా ఉన్నవే పిల్లలకు అందించాలని ఆయన అన్నారు. గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీ నిల్వకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇటీవల వరంగల్‌లో జరిగిన తెలంగాణ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కప్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జె.నవ్య, బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సింధుప్రియలను కలెక్టర్ అభినందించి మెడల్, ధ్రువీకరణలు అందజేశారు. కలెక్టర్ గురుకుల పరిసరాలను పరిశీలించి పారిశుధ్యానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల సంస్థ జాయింట్ సెక్రటరీ కె.శారద, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ ఎన్.కోటేశ్వరరావు, ఆర్సీవో కె.ప్రత్యూష, టేకులపల్లి కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్‌బాబు, ఏఆర్సీవో ఎస్‌కె.పాషా, పేరెంట్ కమిటీ బాధ్యులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవజన్మలో ఉత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

**- ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**- ఐటిడిఏలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*



ప్రపంచంలో జీవిస్తున్న 25 లక్షల ప్రాణకోటిల్లో మానవజన్మ ఉత్తమమైనదని, అటువంటి మానవులుగా పుట్టిన అందులో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి అని, అటువంటి ఉపాధ్యాయ వృత్తిని మనమందరం పిల్లలకు చదువు నేర్పించి వారి యొక్క జీవితాన్ని బంగారు బాటలో పయనించేలా చేసినప్పుడే మన వృత్తికి న్యాయం చేసిన వారం అవుతామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత అవార్డు గ్రహీత ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం నాడు భద్రాచలంలోని బిఈడి కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా ఉత్తమమైనదని గిరజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న మీరు గిరిజన పిల్లలకు తప్పు చేస్తే దండించేది మీరే అని, అన్ని విధాల పిల్లల భవిష్యత్తును కాపాడేది కూడా మీరే అని ఆయన అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ మేధావి, గొప్ప శాస్త్రవేత్త ఆయన జన్మదిన సందర్భంగా టీచర్లందరూ గొప్పవారని సమాజం ముందుకు పోవాలన్న సమాజం నాశనం కావాలన్నా టీచర్ల చేతిలో ఉందని, దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ ప్రధానమంత్రి నుండి రాష్ట్ర సీఎం వరకు ప్రతి ఒక్కరూ చదువుతోటే పైకి వచ్చారని, ఉపాధ్యాయుడు లేనిదే దేశంలో ఎవరు చదువు పట్ల ముందుకు పోలేరని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఆశ్రమ పాఠశాలలో కానీ, గురుకులంలో గాని చదువుతున్న గిరిజన పిల్లలకు గత 30 సంవత్సరాలుగా విద్యతో అభివృద్ధి కావడానికి మన ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ లలితకుమారి, ఏసిఎంఓ రమణయ్య, ఏటిడివో నరసింహారావు, క్రీడల అధికారి వీరు నాయక్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలాల నుంచి వచ్చిన పీజీహెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తెలుగు టీచర్ సయ్యద్ షఫీ

*ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



గురు పూజోత్సవం కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని జీహెచ్ఎస్ రిక్కాబజార్‌లో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సయ్యద్ షఫీ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హూం శాఖ మంత్రి మహమూద్‌అలీ, టూరిజం అండ్ స్పోర్ట్స్ మినిస్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్, ఫొటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో అందుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ షఫీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు రావడానికి ముఖ్యంగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరింత విద్య అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.